




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 146 | ది. 10-8-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 146 | Date : 10-8-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## ఈసీ సంచలనం.. 334 రాజకీయ పార్టీలపై వేటు

- గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడమే కారణం
- రిజిస్టర్డ్ చిరునామాల్లోనూ కనిపించని పార్టీ కార్యాలయాలు
- ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ఈసీ కీలక నిర్ణయం
- తాజా చర్యతో 2,520కి తగ్గిన గుర్తింపు లేని పార్టీల సంఖ్య
- దేశంలో 6 జాతీయ, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడి




**న్యూఢిల్లీ, ఆగష్టు 9 (వార్తాప్రభ) :** దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది. ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది. అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

## -అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం
- అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్
- టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి
- గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం
- రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు
- రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు






**పాడేరు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు.



అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది..** 'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%ౌ%అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్..** 'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఏఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గడ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజన గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు..** 'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసె సింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

**గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు..** 'ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్..** 'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం.

## ఇక నుంచి ఆ ప్రాంతం గేట్ వే ఆఫ్ హైదరాబాద్

### -కీలక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి..




**హైదరాబాద్, ఆగష్టు 9 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన దిశగా సాగుతున్న విషయం తెలిసిందే. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు కూడా ఇళ్లను ఖాళీ చేయాలని కోరగా.. చాలా మంది అక్కడ ఇళ్లను ఖాళీ చేశారు. అయితే దీనిలో భాగంగానే పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గేట్ వే హైదరాబాద్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. దీనిని హిమాయత్ సాగర్ లోని గాంధీ సరోవర్ వద్ద నిర్మించనున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్ట్‌లో భాగంగా.. హైదరాబాద్‌కు పర్యాటక ఆకర్షణను పెంచేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను ఇళ్లను ఖాళీ చేయాలని కోరిన తరువాత.. ఇప్పుడు ఈ ప్రాంతాన్ని అధునాతన ప్రాజెక్టులతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందులో భాగంగా.. హిమాయత్ సాగర్‌లోని గాంధీ సరోవర్ వద్ద ' గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ' నిర్మించాలని అధికారులకు సూచించారు. ఇది నగరానికి వచ్చే పర్యాటకులందరికీ స్వాగతం పలికేలా ఒక ముఖద్వారంగా ఉంటుంది.

**ప్రపంచంలోనే ఎత్తైన టవర్, ఎకో థీమ్ పార్కు..** 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్' ప్రాజెక్ట్‌లో భాగంగా ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్)కు ఒక వైపు ఎకో థీమ్ పార్కును, మరో వైపు బాపూ ఘాట్ వద్ద ప్రపంచంలోనే ఎత్తైన టవర్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ఐకానిక్ టవర్ కోసం అవసరమైన డిజైన్‌లు, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా.. ఈ థీమ్ పార్కు, టవర్‌ను అనుసంధానం చేస్తూ ఒక ఎలివేటెడ్ గేట్‌వేని నిర్మించాలని చెప్పారు. ఇది విమానాశ్రయం నుంచి నేరుగా గాంధీ సరోవర్‌కు చేరుకునేలా ఒక కనెక్టివ్ కారిడార్‌గా ఉంటుందని వివరించారు. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్ పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుంది.

**నీటి నిర్వహణ, టెండర్ల ప్రణాళిక..** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును కేవలం పర్యాటక ఆకర్షణగానే కాకుండా, నీటి నిర్వహణకు కూడా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మూసీ నది ఇరువైపులా అండర్ గ్రౌండ్‌లో భారీ వాటర్ స్టోరేజ్ సంప్ నిర్మించి, నీటిని నిల్వ చేసుకునేందుకు వీలు కల్పించాలని ఆదేశించారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఏపిజేఎఫ్ పోరాటం

### ఏ.పి.జే.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ల వంశీ కృష్ణ




**విజయవాడ,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరమ్ (ఏ పి జే ఎఫ్) నిరంతర పోరాటం చేస్తుందని ఏ పి జే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేళ్ల వంశీ కృష్ణ లు పేర్కొన్నారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్ లోని ఏ.పి.ఎన్.జీ.ఓ.. కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చెవుల ఆంజనేయులు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం కార్యవర్గ సమావేశం జరిగింది. జర్నలిస్టుల సమస్యలు వాటి పరిష్కారం, మరియు కీలకమైన సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన ఇచ్చేందుకు ఏ పి జే ఎఫ్ సమయతమైన విషయం ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రధానమైన కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇందులో ముఖ్యంగా అక్రిడేషన్ సమస్య చాలా జఠిలంగా ఉందని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన వాయిదా వేయకుండా వెంటనే అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర సమాచార శాఖ అక్రిడేషన్, వెల్ఫేర్,దాడుల నిరోధక కమిటీలనివెంటనే పునరుద్ధరించాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఒక సంవత్సరకాలం లోపల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాల ప్రక్రియ ప్రారంభించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో సాధించుకున్న హెల్త్ కార్డులకు సంబంధించి కొన్ని ఆసుపత్రులు నిర్లక్ష్యం చేస్తున్నాయని జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆసుపత్రిలో హెల్త్ కార్డులు అమలయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా హెల్త్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని వారు అన్నారు. జర్నలిస్టులకు పది లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీని గత ప్రభుత్వ నిర్వీర్యం చేసిందని జర్నలిస్టులకు యాక్సిడెంట్ పాలసీ 20 లక్షలకు పెంచి బీమా కల్పించే విధంగా తక్షణమే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి ప్రకటించాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియపరచడంలో ప్రభుత్వానికి మద్దతుగా జర్నలిస్టు ఫోరం పాత్ర కూడా ఉంటుందని తెలిపారు.ఏపీజేఎఫ్ కు సంబంధించిన కొత్త ఆడహక్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని,రాష్ట్రవ్యాప్తంగా ఈ కమిటీ జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం అదే విధంగా... రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వంకు ఏపీజేఎఫ్ సహకరిస్తుందని వంశీకృష్ణ తెలిపారు. ఈ అడహక్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేసి రాష్ట్ర కమిటీని బలోపేతం చేసే దిశగా ఏర్పాటు చేస్తుందని వంశీ అన్నారు. ఏపీజేఎఫ్ తో ఏపీ ఎన్జీవోస్ కు ప్రత్యేక అనుబంధం ఉందని ఉద్యోగ సమస్యలతో పాటు జర్నలిస్టులకు ఎన్జీవోస్ అసోసియేషన్ అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొని శుభాశీస్సులు అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏపీజేఎఫ్ రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఏ పి జే ఎఫ్ రాష్ట్ర అడ్ హాక్ అధ్యక్షులుగా పి.శివ రాజేష్**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ గౌరవ అధ్యక్షులు గా చెవుల కృష్ణాంజనేయులు, అన్నవరపు బ్రహ్మాయ్యలు, సెక్రెటరీ జనరల్ గా మారెళ్ళ వంశీ కృష్ణ, ట్రెజరర్ గా కె గాంధీ బాబు లను ప్రకటించారు. వైస్ ప్రెసిడెంట్లు గా జోగి నాయుడు (శ్రీకాకుళం ), పి రమేష్ బాబు (విజయవాడ),మన్నే సోమేశ్వరరావు (మచిలీపట్నం), హరిబాబు( తిరుపతి), గోపి (గుంటూరు) మాదాల. గోపి లకు భాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర సెక్రెటరీస్ గా పి ఈశ్వర్ (బి ఆర్ కే ,విశాఖపట్నం), యేమి నేని వెంకటరమణ (విజయవాడ), రామకృష్ణ ( కర్నూలు ), జి మురళి మోహన్ (విజయవాడ) లను , జాయింట్ సెక్రెటరీలుగా ఎస్ శ్రీనివాసులు (నెల్లూరు), మరియు ఏపీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు అనిల్, సెక్రటరీగా శ్రీనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా పసుపులేటి చైతన్య లకు భాధ్యతలు అప్పగించారు.




## ఎమ్మెల్యే కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు



**తిరువూరు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** నియోజకవర్గం రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము నందు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావుకి రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ కొలిక్కిపోకు నిర్మల తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు మరియు గిరిజన అక్క చెల్లెమ్మలు ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావుని రాఖీ పండుగ సందర్భంగా ఆయన నోటిని తీపి చేసి ఆశీర్వదించారు కష్టాలలో ఉన్నవారిని ఆర్థిక పరిస్థితి లేక చదువుకోలేని యువతీ యువకులను ఆర్థికంగా ఆదుకుంటూ విద్యలో వారిని ప్రోత్స హిస్తున్న ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు

## ఎల్.ఎల్.బి. కాన్వకేషన్ స్వీకరించిన పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్






**మార్కాపురం,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** మార్కాపురం కోర్టుల్లో లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్ తన ఎల్.ఎల్.బి కాన్వకేషన్ ఈరోజు హైదరాబాదులోని పడాల రామారెడ్డి కాలేజ్ ఆఫ్ లా వారు శ్రీనగర్ కాలని శ్రీ సత్య సాయి నిగమం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వీకరించడం జరిగింది. హైదరాబాదులో ఎల్.ఎల్.బి పూర్తి చేసిన అనంతరం బెంగళూరులోని అలయన్స్ యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. అటు పిమ్మట నల్సార్ యూనివర్సిటీలో అడిషనల్ డిప్లొమా ఇన్ క్రిమినల్ లా అండ్ ఫోరెన్సిక్ సైన్సెస్ పూర్తి చేశారు. పి.ఎన్.పి. యాదవ్ ప్రస్తుతం మార్కాపురం కోర్టులలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచున్నారు. వీరు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసి ఇండెన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గా ఉన్న బీసీ నేత,అడ్వకేట్ పి ఎల్ పి యాదవ్ ఏకైక కుమారుడు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు





**తిరువూరు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** రాఖీ పౌర్ణమి రోజునఎస్సై సత్యనారాయణకు రాఖీ కట్టిన భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు పోలె. శాంతి సహోదర ప్రేమకు ప్రతిరూపం ఆత్మీయ బంధాలకు సంకేతాత్మకం, శాంతి సౌభ్రాతృత్వాలను వికసింప జేసే అపురూప వేడుకరక్షా బంధనం రోజున సోదరుడు గా భావించి తిరువూరు ఎస్సై కేవీజీవి సత్యనారాయణకు జిల్లా భారతీయజనతాపార్టీఉపాధ్యక్షురాలు పోలె. శాంతి, సేవిక సమితి కార్యదర్శి పెన్నోజి.నాగమణి పట్టణ పోలీస్ స్టేషన్లో రాఖీకట్టి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పోలె శాంతి మాట్లాడుతూ మనసంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబింప చేసే రాఖీ పండుగ పరస్పర సోదర భావాన్ని, స్నేహ సౌరభాలను విరజిమ్ముతుందని,కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీపౌర్ణమితెలుపుతుందని, తోబుట్టువుల మధ్య కల్మషం లేని బంధానికి గుర్తుగా, ఆత్మీయత అనురాగాల నడుమ అట్టహాసంగా ఏటా శ్రావణ పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా జరుపుకునేదే రాఖీ పౌర్ణమి రోజున సోదరుడు ఎస్సై సత్యనారాయణకు రాఖీ కట్టడం ఆనందంగా ఉందని తెలిపారు.

## నేడు కవులూరు లో ఉచిత వైద్య శిబిరం

**జి.కొండూరు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు గ్రామంలో ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ జువ్వా వెంకటేశ్వరరావు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో షుగర్, బిపి ఇతర సాధారణ వ్యాధు లకు సంబంధించి వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని జెవిఆర్ వెల్లడించారు.వ్యాధి నిర్ధారణ గ్రస్తులకు ధన్వంతరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా మందులు అందజేయనున్న ట్లు ఆయన తెలియజేశారు.ఈ అవకాశాన్ని కవులూరు, పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జువ్వా వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# ఆడపడుచులకు అన్నగా..అండగా..ఉంటా

- అనురాగ బంధాలను పెంపొందించే పండుగ రాఖీ
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్
- మంత్రి సుభాష్ కు రాఖీ కట్టిన మహిళలు





**రామచంద్రపురం,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** ప్రజా జీవితంలో వేసే ప్రతి అడుగుల్లో ఆడపడుచులకు అన్నగా.. అండగా.. నిలిచి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని రాజగోపాల్ థియేటర్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని మహిళలు ఆధ్వర్యంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సమక్షంలో కేకు కట్ చేసి తెలుగింటి ఆడపడుచులందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సోదరీ, సోదరుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలకు ప్రతీకగా నిలిచే పండుగ రక్షా బంధన్ అని అన్నారు. సోదర భావానికీ సహోదర తత్వానికీ సోదర, సోదరీమణుల బంధానికీ తార్కాణంగా నిలుస్తోందని, జీవితాంతం ఒక సోదర బంధం అండగా ఉండాలని ఆడబిడ్డలు కోరుకునే పండుగ అని అన్నారు. తమ సోదరుల జీవితాల్లో విజయాలు కలగాలని మహిళా మూర్తులందరు ఆకాంక్షిస్తారని, రక్షాబంధన్ పండుగ మన సంస్కృతీ సంప్రదాయానికీ సంబంధిత ఔన్నత్యానికీ నిదర్శనమని తెలిపారు. మహిళా సాధికారత సాధించేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు తీసుకుందని, పటిష్ట ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మహిళల స్వయం ఉపాధి కోసం రామచంద్రపురం లో త్వరలోనే పలు శిక్షణలు ఇస్తామన్నారు. సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పనిచేస్తుందని మంత్రి తెలిపారు. ఏనాటి బంధమో తెలియదు కానీ ఇంతమంది ఆడపడుచులు నా క్షేమం కోరుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. మహిళల సంక్షేమం కోసం దీపం పథకం, తల్లికి వందనం విజయవంతంగా అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళ లోకానికి స్వాతంత్ర దినోత్సవ కానుకగా అందిస్తున్నామన్నారు. ఈ ప్రజా జీవితంలో వేసే ప్రతి అడుగులో ఆడపడుచులకు అండగా నిలిచి, వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం మహిళలు మంత్రి సుభాష్ కు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వయిట్ల గజలక్ష్మి, దమ్మలపాటి విజయలక్ష్మి, బళ్ళ లక్ష్మి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆద్యాంతం పండుగ వాతావరణంలో జరిగింది.

# కలియుగ కైలాసధామంకు కేరాఫ్ అడ్రస్ మన పుట్రేల

- తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్
- మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి



**విస్సన్నపేట,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని పుట్రేల గ్రామంలో శ్రీ ఉమాదేవి సమేత ఆకేశ్వర స్వామి వారి (శివాలయం) ఆలయం శివపరివార ప్రమధ గణ శిఖర పునః ప్రతిష్ట ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు 12, 13, 14 తేదీలలో నిర్వహిస్తున్నట్లు వైసీపీ సీనియర్ నాయకులు తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. కలియుగ కైలాసధామం గా విరాజిల్లే మన గ్రామంలో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో పచ్చని తోరణాలతో మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్ర ఉచ్చరణల మధ్య 12వ తేదీ జయ (మంగళ)వారం ఉదయం 8 గంటలకు గణపతి పూజతో మొదలుకొని పుణ్యాహవాచనం, పంచగవ్యపాసన, దీక్షాధారణ అఖండ దీపారాధన యాగశాల ప్రవేశం,గోపూజ, పంచగవ్య స్వపన%శీ%, తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు దేవతా మండపారాధనలు, అగ్ని ప్రతిష్ట, జాలాదివాసముల తీర్థ ప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. 13వ తేదీ బుధవారం మండప పూజలు, క్షీరాధివాసం, నవవిధ కలిసస్థాపన తీర్థ ప్రసాద వితరణ తో పాటు సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు మండల పూజలు చండి హోమములు ధన పుష్ప శయాధి వాసం, చతుర్వేద స్వస్తి, 14వ తేదీ గురువారం ఉదయం 5 గంటలకు మండప పూజలు గణపతి పూజ దేవతా పుణ్యావాసనం, గర్తాన్యాసం, బీజన్యాసం, ధాతున్యాసం, ఏడు గంటలకు రేవతి నక్షత్ర యుక్త సింహలగ్నం నందు యంత్ర సహిత విగ్రహ ప్రతిష్టలు అనంతరం పూర్ణాహుతి,బలిహారం, ధేనుదర్శనం కార్యక్రమాలతో పాటు 10:30 నిమిషాలకు అన్న ప్రసాద వితరణ జరుగుతోందన్నారు. పరిసర ప్రాంత భక్తులు అందరూ పాల్గొని స్వామివారి కృపాకటాక్ష వీక్షణాలకు పాత్రులు కావాలని స్వామివారిని దర్శించుకొని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో విరాజిల్లుతారని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం కోరుకుంటున్నామన్నారు.

# ఎంపీపీ కుమారుని వివాహ వేడుకలలో ప్రజా ప్రతినిధులు





**విస్సన్నపేట,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్ కుమారుడు లలిత్ సిరి వివాహ వేడుకలలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ (మాజీ ఎమ్మెల్యే) సుధారాణి దంపతులు వధూవరులను ఆశీర్వదించారు, తిరువూరు మాజీ వైసిపి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి, నూజివీడు మాజీ శాసనసభ సభ్యులు ప్రతాప అప్పారావు, తిరువూరు జడ్పిటిసి సభ్యులు రామచంద్రారెడ్డి,మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను), పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనుమోలు శివ బాజీ, ది విస్సన్నపేట శ్రీరామ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, కలగర టిడిపి నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు, మాజీ సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య, విస్సన్నపేట ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రత్నాలు, ఏవో ప్రసాద్, నందిగామ మండల తాసిల్దార్ నూతక్కి సురేష్ బాబు, నరసాపురం వైసిపి నాయకులు లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత చింతల ప్రసాద రెడ్డి, చాట్రాయి మండలం సీనియర్ వైసీపీ నాయకులు అల్లు రాఘవరెడ్డి, ఏ కొండూరు మండలం వైసిపి మండల పార్టీ సీనియర్ నాయకులు నరేడ్ల వీరారెడ్డి, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, కొండపర్వ గ్రామ సర్పంచ్ జీ రమేష్ బాబు , వైఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, ఇంజనీర్ మేడా శ్రీనివాసరావు,ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు మద్రి బోయిన వెంకటేశ్వరరావు( చిన్నోడు), నవీన్, దాయక వెంకటనారాయణ చంద్రుపట్ల గ్రామ సర్పంచ్ భూ బత్తుల బాలకొండయ్య, చిరంజీవి, మాజీ ఎంపీపీ రాణి, పుట్రేల మాజీ సర్పంచ్ లింగాల వెంకటరత్నం తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఎలక్షన్ కమిషన్ పూర్తి డిజిటల్ డేటాను బహిర్గతం చేయాలి

**-ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్**




**విజయవాడ,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** ప్రస్తుత ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ యుగంలో పూర్తి డిజిటల్ డేటాను బహిర్గతం చేయడం వలన పారదర్శకత పెరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ అన్నారు. ప్రతి పౌరుడి ఓటు విలువను దేశమంతటితో కలిసి పరిశీలించాలి. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశంలోని కొన్ని నియోజకవర్గాలలో ఓట్ల దోపిడీని బహిర్గతం చేయడంతో ప్రజలు కూడా ఎలక్షన్ కమిషన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎన్నికల కమిషన్‌ను 'మన్ కి బాత్' పెట్టమని డిమాండ్ చేయాలన్నారు. దేశం అంతా తమ తమ ఓటు విలువ తెలుసుకోవాలని కోరుకుంటోందని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీకి నిజంగా ఓటు దోపిడి జరిగిందని నమ్మకం ఉంటే, వారు ముందుకు వచ్చి డేటాను సేకరించి పెద్ద స్థాయి ఉద్యమిస్తారా? లేక సోషల్ మీడియాలో "మీమ్స్, పాడ్కాస్ట్ మరియు యూ ట్యూబ్ వీడియోలు వరకేనా విజయం. ఓట్లు తారుమారు వెనుక ఉన్న వారందరికీ ప్రజాస్వామ్య హెచ్చరిక గంట మోగిందనీ హెచ్చరించారు. బ్యాలెట్ బాక్స్‌కు మద్దతు ఇవ్వాలని, అలాగే ఎన్నికల కమిషన్ ని, బాధ్యత గా సుప్రీం కోర్టు చెప్పిన విధంగా, డేటాని తక్షణమే విడుదల చేయాలన్నారు. విదేశాంగ విధానాన్ని మీరు సరిగా నడపలేకపోతున్నారది స్పష్టమే కాబట్టి, ట్రంప్ లాంటి సెన్స్ లెన్స్ గొడవలతో, ప్రజలను మభ్యపెట్టలేరన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ప్రజలంతా నిశితంగా గమనిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ హెచ్చరించారు.

## బి. సి.నేత భేరి నివాసంలో రక్షాబంధన్ వేడుకలు



**హైదరాబాద్,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ నివాసంలో కుటుంబ సభ్యులతో రక్షాబంధన్ వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అందరు సంతోషంగా ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నదమ్ముల అనుబంధం పవిత్రమైన బంధం నీ బంధాన్ని భావితరాలకు అందించాలి మనమంతా చిన్న చిన్న మనస్పర్ధలు చిన్న చిన్న గొడవలు ఆస్తి తగాదాలు ఆస్తులు డబ్బులు బంధాలకు అడ్డుకట్టలు కాకూడదన్నారు. అవన్నీ పక్కకు పెట్టి అన్నా చెల్లెళ్ల బంధం రక్తసంబంధం ఇది జన్మజన్మల బంధం కాబట్టి తినుచిన్న పొరపాట్లను క్షమించి పెద్దమనిషి చేసుకొని అందరు కూడా ఐక్యమత్యంగా ఉండి ఆనందంగా పండుగ జరుపుకోవాలని అన్నారు మన ముందు రాబోయే తరాలకు మన ఇబ్బందాలు అనుబంప్రేమానురాగాలు అందియ్యాలి అని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో క్రమశిక్షణ క్షమించే గుణం మనందరిలోనే ఉండాలి అని అన్నారు. దేశ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెప్పు తెగే వరకు కొడతా ఎమ్మెల్యే -కొలికిపూడి



**తిరువూరు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గం ఏ.కొండూరు మండలం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలో పాల్గొన్న శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుమాట్లాడుతు కొంతమంది 20 రోజుల నుండి మంచినీళ్లు రావట్లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఒక యాప్ ద్వారా కలెక్టర్ వారి పర్యవేక్షణలో ఏ కొండూరు ప్రాంతం లో నీటిని సప్లై చేస్తుంటే చేయట్లేదు అని దుష్ప్రచారం ప్రచారం చెప్తున్నారుఅలాంటి వారిని చెప్పు తెగే వరకు కొడతా అని ఘాట్ అయిన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే

## దేవుడిచ్చిన అన్న అంటున్న తిరువూరు నియోజకవర్గ ఆడపడుచులు



**విస్సన్నపేట,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** నవ్యాంధ్రలో తిరువూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష శాసనసభ్యునిగా ఐదు సంవత్సరాలు, వైసీపీ అధికార శాసనసభ్యునిగా మరో ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించిన శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి అజాతశత్రువుగా సేవలు అందించిన సమయంలో తిరువూరు రాఖీ బాయ్ గా ఆయన పేరు తెచ్చుకున్నారు. 11 సంవత్సరాల గా రక్షణనిధి అన్నయ్యకు శ్రావణ రాఖీ పౌర్ణమి రోజున రాఖీ కట్టి ఆశీస్సులు అందుకోవటం జరుగుతుందని మాకు దేవుడిచ్చిన అన్నయ్యని ఆడపడుచులు తెలియజేశారు. రాఖీ కట్టి తీపి మిఠాయిలు ఆయనకు అందించిన అనంతరం అక్షంతలు వేసి ఆశ్వీరదించారు.

## సొసైటీ బిల్డింగ్ నిర్మాణానికి సహకరించండి...

**-దావోజిపాలెం త్రిసభ్య కమిటీ చైర్మన్ కాగిత విజ్ఞప్తి**



**పెడన,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్( కెడీసీసీ) జిల్లా చైర్మన్ నెట్టెం రఘురామ్ ను విజయ వాడ లోని కార్యాలయం లో పెడనమండలం దావోజిపాలెం పి ఎ సి ఎస్ అధ్యక్షుడు కాగిత నాగేశ్వరావు మర్యాదపూర్వకంగా శనివారం నాడు కలిశారు .ఈసందర్భంగా సొసైటీ నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు కోసం వినతి పత్రం అందించారు. ఈ బిల్డింగు దాదాపు శిథిలావస్థకు చేరింది. ఇటీవల బాధ్యతలసిపెట్టిన నూతన పాలకవర్గం అధ్యక్షుడు దీనిపై దృష్టి కేంద్రీకరించారు. శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ సహకారంతో భవన నిర్మాణానికి కృషి చేస్తున్నానని కాగిత చెప్పారు. జిల్లా చైర్మన్ కూడా సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

# ప్రత్తిలో రసం పీల్చే పురుగులు - జాగ్రత్తలు



**శంఖవరం,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** ప్రత్తి సాగులో రసం పీల్చే పురుగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఈ పంటలో రసం పీల్చే పురుగులైన పేనుబంక, పచ్చ దోమ, తెల్ల దోమ, తామర పురుగులు వల్ల కలిగే నష్టాల గూర్చి రైతులకు పూర్తిగా అవగాహన అవసరం. పత్తిలో అంతర పంటలుగా అలసంద, పెసర, మినుము పంటలను సాగు చేయడం వల్ల రైతు మిత్ర పురుగులు అభివృద్ధి చెందుతాయి. రసం పీల్చే పురుగులు ఆకులు అడుగున గుంపులుగా ఉండి రసం పీల్చడం వల్ల ఆకులు పసుపుగా మారి ఎండి పోతాయి. ఆకు అంచులు ఎర్ర బడతాయి. ప్రత్తి విత్తనాలను విత్తిన 30 లేదా 45 రోజులకు మోనోక్రోటోఫాస్ 1:4 నిష్పత్తిలో మొక్క కాండానికి బ్రష్ తో పూయడం వల్ల ఈ పురుగులను అదుపులో ఉంచవచ్చు. తెల్లదోమ ఉధృతి తెలుసుకోవడానికి ఎకరాకు 10 చొప్పున పసుపు రంగు అట్టలకు జిగురు పూసి పొలంలో అక్కడక్కడ వేలాడ దీయాలి. వేపనూనె లేదా వేప కషాయం 5 మి.లీ. లేదా అసిఫేట్ 1.5 గ్రా. లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాముల చొప్పున లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ పురుగులు ఎక్కువగా ఉన్నపుడు యూరియా వాడకాన్ని తగ్గించాలి. ప్రత్తి విత్తిన 60 రోజులలోపు రసం పీల్చే పురుగులైన పేనుబంక, పచ్చదోమ, తామర పురుగు, తెల్లదోమ ఆశించి ఎక్కువ నష్టం కలుగజేస్తాయి. వీటి యాజమాన్యానికి తెల్లదోమ తట్టుకునే రకాలు కాంచన, ఎల్.కె. 861, పచ్చ దోమను తట్టుకొనే రకాలు ఎం.సి.యు. 5, ఎల్.ఆర్.ఏ. 166, ఎల్ 603, 604, ఎన్.హెచ్.హెచ్.390, ఎల్.ఏ.హెచ్.హెచ్. 4,6,7 సాగు చేయాలి. కిలో విత్తనానికి తగినంత జిగురు కలిపి 5గ్రా. ఇమిడాక్లోప్రిడ్ 70 డబ్ల్యూ.ఎస్.తో విత్తన శుద్ధి చేసి విత్తితే 45 రోజుల వరకు రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. మోనోక్రోటోఫాస్, నీరు 1 : 4 నిష్పత్తిలోను లేక ఇమిడాక్లోప్రిడ్ 200 ఎంఎల్ నీరు 1 : 20 నిష్పత్తిలో కలిపి, విత్తిన 20,40,60 రోజుల్లో మొక్క కాండానికి బ్రష్ తో పూస్తే రసం పీల్చే పురుగులను అదుపులో వుంచవచ్చు. పురుగు నష్ట పరిమాణం దృష్టిలో ఉంచుకుని అవసరాన్ని బట్టి లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.5 మి.లీ.లేదా ఇమిడాక్లోప్రిడ్ 200 ఎం.ఎల్. 0.4 మి.లీ ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా.కలిపి పిచికారి చెయ్యాలి. తెల్లదోమను అదుపులో ఉంచటానికి లీటరు నీటికి 2 మి.లీ ట్రైజోఫాస్ మరియు 5 మి.లీ. వేప నూనె కలిపి ఆకుల అడుగు భాగాన పడేటట్లు పిచికారి చెయ్యాలి. ఎర్రనల్లిని అదుపులో వుంచటానికి లీటరు నీటికి 3 గ్రా. నీళ్ళలో కరిగే 50 శాతం గంధక గానీ, 5 మి.లీ. డైకోఫాల్ ను కలిపి పిచికారి చెయ్యాలి.



## రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు శు భాకాంక్షలు తెలియజేసిన కే.యం. ప్రతాప్

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 9 (వార్తాప్రభ)** : రాఖీ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళు ్లు, వివిధ పార్టీల మహిళా నాయకురాళ్లు, శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ కు కుత్బుల్లాపూర్ గ్రామం లో తన నివాసంలో రాఖీ కట్టి, మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... ముందుగా నియోజకవర్గ ఆడపడుచులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళా మణులకు తను ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటానని వారి అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోళ్ల లక్ష్మి, సీనియర్ జర్నలిస్ట్ శివ పార్వతి, మెహబూబీ, మాజీ వార్డ్ మెంబర్ సరస్వతి, ఇమాంబి, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి... ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంట్లో వేడుక..



**ఎల్బీనగర్:వార్తప్రభ( ఆగస్టు 9):**ఎల్బీనగర్‌లో రాఖీ పండుగ శనివారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో కూడా పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక సోదరీమణులు రాఖీలు కట్టి ఆయన్ని ఆశీర్వదించగా, మహిళల రక్షణకు కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి కి రాఖీ కట్టిన మహిళలు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 9 (వార్తాప్రభ) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్



గ్రామం బీజేపీ పార్టీ కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కి డివిజన్ లోని మహిళా మోర్చా నాయకురాలు,మహిళా కార్యకర్తలు కలిసి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అలరించిన కూచిపూడి మరియు భరతనాట్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,ఆగష్టు 9 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో రాఖి పండుగ పురస్కరించుకొని యంపీ థియేటర్ లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కూచిపూడి మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.కృతి నృత్య అకాడమీ డాక్టర్ రోజని వల్లభనేని శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం,పుష్పాంజలి, చంద్రచూడా,చరణములే నమ్మితి,ఆత్మ రామ,బృందావన్సానం,కల్యాణ రామ,శివతాండవం,రామాయణ శబ్దం,ధనశ్రీ తిల్లాన అంశాలను కంతి,అను,వేదం,అక్షద,రజ్వీ,సుకన్య,ఆధ్య,రితిక,మహాశ్రీ, గుణ తస్మితా లు ప్రదర్శించి మెప్పించారు.శ్రీ రామ నాటక నికేతన్ గురువు మంజుల రామస్వామి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన లో కుండల పై దీపాలతో వసుదైక కుటుంబం, శివస్తోత్రం,నటనమాడినారు,గోపిక మాధవం అంశాలను వరేణ్య,స్మితిక,వర్ణిక,సాన్విత, అనుష్క,ఆకృతి,వర్ష,రెబెక్కా, వంశిక,శరణ్య,సహస్ర,సంధ్య,తనుశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు



**పాలకుర్తి ఆగస్టు 9 (వార్తాప్రభ)**రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌కు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో రాఖీ సంబరాలు ఉత్సాహంగా, హర్షాతిరేకంగా జరిగాయి. ఎమ్మెల్యే స్వయంగా కార్యక్రమానికి హాజరై, సోదరభావానికి ప్రతీకగా రాఖీ కట్టి, ఆచారాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ, "రాఖీ అనేది కేవలం ఒక దారమే కాదు, అది అన్నాచెల్లెళ్ల బంధానికి, పరస్పర విశ్వాసానికి ప్రతీక. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లకు అండదండలుగా, రక్షకుడిగా ఎల్లప్పుడూ ఉంటాను" అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ వేడుకలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాఖీలు కట్టి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ వాతావరణంలో క్యాంప్ కార్యాలయం సందడిగా మారింది.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగష్టు 9 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలో గల వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో మెడికవర్ హాస్పిటల్స్,చందానగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎత్తు,బరువు, దంత,రక్తపోటు,షుగర్,పల్స్,ఈ.సీ.జీ.మరియు ప్యాప్స్మియర్ ( గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మొదలగు పరీక్షలు నిర్వహించారు.వైద్యులు డాక్టర్ భార్గవ్ (జనరల్ ఫిజిషియన్),డాక్టర్ అబ్రహం లింకన్ (ఆంకాలజిస్టు),డాక్టర్ షమీర్(కౌ డెంటల్) తదితరులు వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున,కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం,యోగ,ధ్యానము,నడక,కనీసం 40 నిమిషాలు చేయాలి.సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు,సీజనల్ ఫ్రూట్స్,పాలు,పాల ఉత్పత్తులు,చేపలు, గ్రుడ్లు,తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని,ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు.సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్,పొగాకు, పొగాకు ఉత్పత్తులు,ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు.అనారోగ్యంగా ఉంటే,అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు,సలహాలు పాటించి,ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల ని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్,సంఘ సేవకుడు వెంకట్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ,విష్ణు ప్రసాద్ మరియు హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో వృద్ధులు మరియు పిల్లలకు 90 మందికి వైద్యసేవఅందించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క

### అన్న చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ అన్న మంత్రి



**హైదరాబాద్:ఆగస్టు 9 ,(వార్తాప్రభ ప్రతినిధి)** రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం నాడు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క..రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి మంత్రుల నివాస సముదాయంలో ఆయనకు రాఖీ కట్టారు. ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క తనకు సొంత సోదరి లాగా అని మంత్రి తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. అన్న చెల్లెళ్ల,అక్క తమ్ముళ్ళ అని అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## దళిత వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (డి డబ్ల్యూ జేయు)జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూరు ఆగస్టు 09(వార్తా ప్రభ)**మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలో దళిత జర్నలిస్టు ఐక్యవేదిక జిల్లా నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం గౌరవ ప్రధాన, ముఖ్య సలహాదారులు మైదం శ్రీనివాస్, ధర్మరపు శీను శుక్రవారం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కట్కూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా వెల్తూరి పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల యాకాంబరం, జిన్నా లచ్చయ్య, తీగల ప్రేమ్ సాగర్, మిట్ట కడుపులో మహేందర్, సహాయ కార్యదర్శులు వల్లందాసు సుధీర్ కుమార్, అంబాల కుమార్, కోశాధికారిగా ఇరుకుల్ల కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు లేతకుల గోపి , ఈనంపల్లి సాయికుమార్, మందవిక్రమ్, ఫ్రిడ్జ్, కార్యవర్గ సభ్యులుగా మాదాసు మహేష్, జల్లి శ్రావణ్ కుమార్ , మిడతపల్లి సురేందర్, పిడమర్తి ఉపేందర్, చింత వెంకన్న, మీడియా ఇన్చార్జి తక్కేలపల్లి శ్రీనివాస్లను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కట్కూరి ప్రసాద్ మాట్లాడుతూ. సంఘం అభివృద్ధికి, దళిత జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజల ఆశలు నెరవేర్చే ప్రజా నాయకుడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు : బిఆర్ఎస్ మహిళా విభాగం....



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 9, (వార్తాప్రభ)** : సోదర,సోదరీమణుల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితో తమ సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ మరింత ప్రత్యేకమని, నా గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి తనను ప్రోత్సహించే మహిళమానులందరికీ, తమ మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.

# వార్త ప్రభ హైదరాబాద్

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ కోలాహలం

### రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి రాఖీ కట్టి తమ అభిమానాన్ని తెలియజేసిన పలువురు మహిళలు వారి ఆప్యాయతకు అమితానందం వ్యక్తం చేసిన మంత్రి

### మంత్రికి రాఖీ కట్టిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జాన్సీ రెడ్డి





**హైదరాబాద్: ఆగస్టు 9 ,(వార్తాప్రభ ప్రతినిధి)** రాఖీ పౌర్ణమి వేళ హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లోని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ సందడి నెలకొంది.ఉదయం నుండి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన మహిళలతో మంత్రి అధికారిక నివాసం కోలాహలంగా మారింది. పలువురు మహిళలు రాఖీ కట్టి మంత్రి పట్ల తమ అభిమానాన్ని తెలియజేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి తనకు రాఖీ కట్టిన వారి ఆప్యాయతకు మంత్రి అమితానందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ జాన్సీ రెడ్డి కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**ఎల్బీనగర్: ఆగస్టు 9 వార్తప్రభ** నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోదరి రామేశ్వరమ్మ కుమార్తె సరళ రాఖీ కట్టి, స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారులు దుర్గాప్రసాద్ రెడ్డి, కృష్ణవంశీధర్ రెడ్డి పాల్గొన్నారు. రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కు రాఖీలు కట్టిన మహిళామణులు..

దుండిగల్ ఆగస్టు 9, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో రాఖీ పండుగ సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కు మహిళలు, మహిళామణులు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రత్యేకగా నిలిచిందని, రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## వికేంద్రీకరణ మంత్రంతో జగన్ రాజకీయ తంత్రం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ది వికేంద్రీకరణ విధానం. ఆయన రూట్ సెపరేటు. టీడీపీ అధినేత చంద్రబాబుకు భిన్నంగా ఆయన ఆలోచనలు ఉంటాయి. బలమైన కేంద్రీకృత వ్యవస్థ ఉంటే దాని ఆసరాతో మిగిలిన ప్రాంతాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేయవచ్చు అన్నది ఆర్థిక శాస్త్రం ఔపోసన పట్టిన చంద్రబాబు ఫిలాసఫీ. ఇక రాజకీయ శాస్త్రంలో కూడా బాబు ఏనాడో పీహెచ్ డీ చేసేశారు. అయితే వ్యాపార రంగం నుంచి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి అన్నీ సొంతంగా నేర్చుకున్న జగన్ పంథా వేరుగా ఉంటుంది అని అంటారు. జగన్ ది వికేంద్రీకరణ విధానం. ఆయన మొత్తంగా కాకుండా ఏ రీజియన్ కి ఆ రీజియన్ అన్నట్లుగా చూస్తారు. అలా అయితేనే డెవలప్మెంట్ అని నమ్ముతారు. అందుకే ఆయన మూడు రాజధానులు అని కూడా నినదించారు. ఆయనకు అమరావతి రాజధాని అన్నది పడదని అన్నారు. కానీ జగన్ ఆలోచన విధానమే డీసెంట్రలైజేషన్ అన్నది మాత్రం ఎవరికీ అర్థం కాలేదు. సరే ప్రభుత్వంలో ఉన్నపుడు మూడు రాజధానులు అంటే అసలు కుదరలేదు. కానీ పార్టీలో మాత్రం జగన్ తన ఫిలాసఫీని చక్కగానే అమలు చేస్తున్నారు. రీజనల్ కో ఆర్డినేటర్ల వ్యవస్థను ప్రవేశపెట్టింది జగన్ అన్నది తెలిసిందే. అంతకు ముందు రాజకీయ పార్టీల వ్యవస్థలో ఈ తరహా నిర్మాణం లేదు. ప్రతీ జిల్లాకు ఒక అధ్యక్షుడు ఉండేవారు. వారంతా రాష్ట్ర స్థాయిలో అధ్యక్షులకు బాధ్యులుగా ఉంటూండేవారు. అయితే జగన్ అంచెలంచెల వ్యవస్థను పార్టీలో ప్రవేశపెట్టారు. అలా కో ఆర్డినేటర్లు రీజియన్ల వారీగా నియమితులయ్యారు రాష్ట్రాన్ని అయిదు రీజియన్లుగా విభజించి మరీ వారికి ఈ బాధ్యతలు అప్పగించారు. ఇపుడు అదే తరహా విధానాన్ని అనుబంధ విభాగాలకు కూడా వర్తింప చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో యువజన మహిళా విభాగాలు కీలకంగా ఉంటాయి. ఇక వాటికి రాష్ట్ర స్థాయి వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించడం ఒక పద్ధతి. అయితే జగన్ రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించారు. తాజాగా అయిదు రీజియన్లకు వర్కింగ్ ప్రెసిడెంట్ల జాబితాను విడుదల చేశారు. ఉత్తరాంధ్ర కు మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్, గోదావరి జిల్లాలకు కారుమూరి సునీల్ కుమార్, , క్రిష్ణా గుంటూరులకు పేర్ని కిట్టూ, నెల్లూరు ప్రకాశం భూమన అభినయ్ రెడ్డి, రాయలసీమ రీజియన్ కి భైరెడ్డి సిద్ధార్ధ్ రెడ్డిలకు మొత్తం ఇరవై ఆరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ఇదే తీరున మహిళా విభాగంలో కూడా ఉత్తరాంధ్రా గోదావరి, కోస్తా, నెల్లూరు ప్రకాశం, రాయలసీమల రీజియన్లకు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించారు. అలా ఉత్తరాంధ్రాలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కుమర్తె అనూరాధకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఛాన్స్ దక్కింది, క్రిష్ణా గుంటూరు కి సంబంధించి క్రిష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాడ హారికకు అవకాశం ఇచ్చారు. ఇలా చూస్తే సామాజిక సమీకరణలను సైతం దృష్టిలో పెట్టుకుని జగన్ ఈ కూర్పు పూర్తి చేశారు. ప్రాంతాల వారీగా విభజించి గట్టిగా బిగించి పార్టీని పటిష్టం చేయాలని జగన్ చూస్తున్నారు. అదే విధంగా ఎక్కువ మంది నాయకులకు అవకాశాలు పార్టీ పరంగా ఇస్తున్నారు. దాంతో వారికి గుర్తింపు దక్కుతోంది. రానున్న కాలంలో వారి సామర్థ్యం బట్టి వారికి ఎన్నికల్లో పోటీ చేసే చాన్స్ కూడా దక్కనుంది అని అంటున్నారు. ఎక్కువగా యువతరాన్ని వివిధ సామాజిక వర్గాలకు చెందిన సమర్థ నేతలను ముందుకు తెస్తూ జగన్ సరికొత్తగా పార్టీ నిర్మాణం చేస్తున్నారు. అలాగే పార్టీలో అత్యున్నత విధాన నిర్ణయ సంస్థగా పీఏసీని సీనియర్లతో నింపారు. రాష్ట్ర స్థాయి కార్యవర్గం ఎటూ ఉంది. మొత్తం మీద అంచెలంచెల వ్యవస్థలో జగన్ వైసీపీని గట్టి పరచాలని చూస్తున్నారు.

## శ్రీకృష్ణ మందిరం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న కొడాలి వినోద్



**ముదినేపల్లి ఆగస్టు 9 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, ప్రొద్దువాక గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ మందిరం ప్రథమ వార్షికోత్సవం మరియు అన్నసమారాధన కార్యక్రమంలో కొడాలి వినోద్ పాల్గొన్నారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు నియోజకవర్గ కో కన్వీనర్ మరియు రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరక్టర్ కొడాలి వినోద్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు ప్రొద్దువాక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రేమ పంచే పిల్లలం

అక్షరాల తోటలో
విజ్ఞానపు బాటలో
మాకెంతో ఇష్టము
మమకారపు కోటలో
గురుదేవుల సన్నిధిలో
బ్రతుకున ఉన్నత స్థితిలో
బడిలోనే ఎదుగుతాం
వినయంతో ఒదుగుతాం
కలసిమెలసి జీవిస్తాం
చెలిమితోడ మెలుగుతాం
సమైక్యత చాటుతూ
దేశకీర్తి పెంచుతాం
మేము మేటి పిల్లలం
చదువులమ్మ బిడ్డలం



అపకారమే చేయని
ప్రేమ పంచే జీవులం

**బాలబంధు డా.గద్వాల సోమన్న**
9966414580

## వెనుకబడి పోతున్న ఆదివాసీలో చైతన్యం తీసుకురావాలి-మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం ఆగస్టు 9 ,(వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం 7, 557 కోట్ల రూపాయలను కేటాయించిందని, వెనుకబడిపోతున్న ఆదివాసీలలో చైతన్యం తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావులతో కలిసి ఏకలవ్యుడు, స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్టీల ఆరాధ్యదైవం సేవాలాల్, చెంచులక్ష్మి, వెన్నెల కంటి రాఘవయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రివర్యులు గిరిజనులనుద్దేశించి మాట్లాడుతూ 1994 సంవత్సరం నుంచి ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 దేశాలలో ఉన్న ఆదివాసీలు విభిన్న వర్గాలు, విభిన్న వృత్తులతో జీవిస్తున్నారన్నారు. వెనుకబడిపోతున్న ఆదివాసీల జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చి జనజీవన స్రవంతిలో వారిని కలపడానికి ఈ ఆదివాసి దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కేవలం రెండు రోజుల్లోనే గిరిజన బాలికలు గిరిజన గీతాలు, నృత్యాలపై శ్రద్ధ పెట్టి నేర్చుకుని నేడు చాలా చక్కగా ప్రదర్శించడం అభినందనీయమని అంటూ వారికి నిరంతరం తర్ఫీదు ఇస్తే నిజంగా అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఎప్పుడైనా గ్రామాలకు వెళితే గిరిజనులు కనపడరని, ముందుకు రావడానికి భయపడతారని ఇకనైనా వారు మారాలన్నారు. గిరిజన నాయకులు కూడా ముందుకు వచ్చి వారిలో భయం పోగొట్టి ముందుకు నడిపించాలన్నారు. వారికి కొన్ని వ్యసనాలు ఉన్నాయని, ఏ రోజు సంపాదన ఆరోజే ఖర్చు చేస్తారని, సాయంత్రం ఆనందంగా గడపాలని అనుకుంటారన్నారు. ఆడ మగ అందరూ కలిసి నిరంతరం కష్టపడే వారు ఎవరైనా ఉన్నారంటే వారు షెడ్యూల్ తెగల వారేనన్నారు. ఇంకా వారిలో చైతన్యం తీసుకొని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోనీ గిరిజన సంక్షేమ వసతి గృహంలో 300 మంది విద్యార్థులకు సౌకర్యం ఉన్నప్పటికీ కేవలం 90 మంది మాత్రమే విద్యార్థులు ఉన్నారని, ఇకనైనా గిరిజనులందరూ పాఠశాలల్లో చేరి విద్యాబుద్ధులు నేర్చుకుని ప్రభుత్వం కల్పించే ఉపకార వేతనాలను కూడా పొందాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ మన మూలాలు ఆదివాసీలేనని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని రిజర్వేషన్లు ఉన్న సంగతి ఎస్టిల లో చాలామందికి తెలియడం లేదన్నారు. చాలా కొద్ది మంది మాత్రమే ఎస్టీలు మాత్రమే చదువుకుంటున్నారని అందరూ కూడా చదువుకుని వృద్ధిలోకి రావాలన్నారు. ఎస్టీలలో భయం ఎక్కువగా ఉందని ఎక్కడికి వెళ్లాలన్నా ఏ కార్యాలయానికి వెళ్లాలన్న ఇతరులపై ఆధారపడి జీవిస్తున్నారు ఎవరైనా ఎస్టీలపై దాడులకు దిగిన ఎడల చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్టిలకు ఏమైనా సమస్య ఉంటే తనకు ఫోన్ చేసిన ఎడల సహాయం చేస్తామని పోలీస్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు రాజ్యాంగపరంగా వారికి ఉన్న హక్కులను పరిరక్షిస్తామన్నారు. పోస్టల్ సూపరింటెండెంట్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో ఎస్టీల కోసం ఆధార్ నమోదుకు ఒక గంట అదనంగా కేటాయిస్తామని చెప్పారు. జిల్లాలో 2500 మంది 12 సంవత్సరాల లోపు గిరిజన ఆడపిల్లలను గుర్తించామని వారి పేరుతో తపాలా కార్యాలయాల్లో 250 రూపాయలతో ఒక క ఖాతా తెరిచేందుకు రాష్ట్ర మంత్రివర్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత వందేమాతరం ప్రార్థన గీతంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. తదుపరి ప్రభుత్వ పాఠశాలల గిరిజన విద్యార్థినులచే అడవి తల్లికి వందనం అంటూ ప్రదర్శించిన కోయ నృత్య గీతాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఆ విద్యార్థినులతో కలిసి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ గ్రూప్ ఫోటోలు దిగారు. ఉయ్యూరు గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ ఆదివాసీ దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. తదనంతరం కొందరు గిరిజన బాలికలకు మంత్రివర్యులు ఆధార్ కార్డులను అందజేశారు. పంపిణీ చేశారు మత్స్యకార వృత్తిలో ఉన్న 6 మంది ఎస్టీలకు మంత్రివర్యులు చేపల వేట అనుమతి పత్రాలను అందజేశారు. గిరిజనుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ఇరువురు ఎన్జీవో నాయకురాళ్లను, ఎస్ టి సంఘాల నాయకులను మంత్రివర్యులు కలెక్టర శాలువలతో ఘనంగా సన్మానించారు, ముస్తఫా గిరిజన కాలనీలో కమ్యూనిటీ హాల్ మరమ్మతుల కోసం మంజూరైన 12 లక్షల రూపాయల నిధులు చెక్కును రాష్ట్ర మంత్రివర్యులు గిరిజన మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి టి డబ్ల్యూ ఓ పని ధూర్జటి మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని ప్రిన్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ఎస్టి సంఘాల నాయకులు నక్క విజయబాబు, కొమరగిరి శ్రీనివాసరావ, సమీర్, వీరబాబు, పలువురు గిరిజన మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం.



**మచిలీపట్నం ఆగస్టు 9 ,(వార్తాప్రభ ప్రతినిధి)** యోగ ప్రభ శ్రీ వైద్యశాల ఆయుర్వేద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారు మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ సచివాలయం నందు ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ కోరారు. శనివారం యోగ ప్రభ శ్రీ వైద్యశాల ఆయుర్వేద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం కరపత్రాలను 45వ డివిజన్ సచివాలయంలో ఆవిష్కరించి పలువురికి పంపిణీ చేసి ఫణికుమార్ మాట్లాడుతూ ఆయుర్వేదం అనేది భారతీయ సాంప్రదాయ వైద్య విధానం అని అన్నారు. ఆయుర్వేదం ఆరోగ్యకరమైన జీవనశైలిని నొక్కి చెబుతుంది అని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు వ్యాధులను నయం చేయడంపై మనమందరం దృష్టి సారించాలి అన్నారు. యోగ ప్రభ శ్రీ వైద్యశాల డాక్టర్లు డాక్టర్ ముత్తేవి కృష్ణమాచార్యులు, డాక్టర్ ముత్తేవి రాజా రవి కిరణ్ ల ఆధ్వర్యంలో నయాటికా, మెడ నొప్పి, డిస్క్ మరియు నరాల సమస్యలకు, కీళ్లవాతం, మోకాళ్ళ నొప్పులకు అన్ని రకాల చర్మవ్యాధులకు ఆదివారం జరిగే ఉచిత వైద్య శిబిరం నందు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే షుగర్, బిపి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆయుర్వేదం పై అవగాహన కల్పిస్తూ ఉచితంగా డాక్టర్ల సలహా మేరకు మందులు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఆదివారం 45వ డివిజన్ సచివాలయం నందు జరిగే యోగ ప్రభ శ్రీ వైద్యశాల ఆయుర్వేద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారు ఉచితంగా నిర్వహించే ఆయుర్వేద మెడికల్ క్యాంపు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఫణి కుమార్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గంజాల ప్రసాద్, రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్, జి .పండరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ ఇన్స్పెక్టర్.



**మచిలీపట్నం ఆగస్టు 9 ,(వార్తాప్రభ ప్రతినిధి)** సాధారణ బదిలీల్లో భాగంగా గుడివాడ టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి. లోవరాజు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సబ్ ఇన్స్పెక్టర్ గా నూతన ప్రదేశంలో బాధ్యతలను స్వీకరించి, శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, నేర నియంత్రణకు తమదైన పాత్రను పోషించాలని సూచించారు. అవినీతికి తావు లేకుండా అసాంఘిక శక్తులను అణిచివేయడంలో కీలకంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు.

## వరలక్ష్మీ వ్రతం, రాఖీ పౌర్ణమి సందర్భంగా కొత్తపేట పోలీసు స్టేషన్ మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలోని వెస్ట్ డివిజన్ పరిధిలోని కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ ఎస్ చిన కొండలరావు నూతన సంప్రదాయానికి తెర లేపారు. మునుపెన్నడూ లేని విధంగా వరలక్ష్మీ వ్రతం, రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. స్టేషన్ ఆవిర్భావ చరిత్రలోనే ఇలా రాఖీ పౌర్ణమి, వరలక్ష్మీ వ్రతం ఘడియలు కావడంతో సి ఐ తన స్టేషన్లో ఉన్న మహిళా సిబ్బందిని గౌరవించుకొన్నారు. కాగా సి ఐ తమను ఇలా గౌరవించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ పండుగలు సందర్భంగా సి ఐ తన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ట్రెయినీ ఎస్ ఐ లకు విధినిర్వహణలో మేలుకవలు, జాగ్రత్తలు గురించి సి ఐ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఎస్ చిన్న కొండల రావు, ఎస్ ఐ లుఎస్ హరి ప్రసాద్,జి రాజానరేంద్ర,ఏ పద్మారావు ట్రైనీ ఎస్ ఐ లు డి ఇందిరా,పి సన్యాసి నాయుడు,డి చక్రధర్, స్టేషన్ రైటర్ నాగార్జున ,జిశ్రీనివాస బాబాజీ,జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కానూరు గ్రామంలో సుపరిపాలలో తొలి అడుగు.



**మచిలీపట్నం ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలోని 3, 4 బూత్ లల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్య నారాయణ. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూటమి మొదటి సంవత్సరం పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, రోడ్లు వేయించడం పైన నూటికి నూరు శాతం ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణా, బోట్ల సాయి, మోకా రాజు,వీర చిన్నా, కొక్కిలిగడ్డ గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## పోతరాజు వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుపాటి



**కనిగిరి ఆగస్టు 9 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ వ్యాపారస్తులు పోతరాజు వెంకటరత్నం కుమారులు, ఒంగోలు సిటీ ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ పోతరాజు శ్రీనాథ్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, పామూరు పట్టణ తెలుగుదేశం నాయకులు ఆకు పాటి వెంకటేష్ పాల్గొని డాక్టర్ శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపి, శ్రీనాథ్ కుటుంబ సభ్యుల చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ టిడిపి నాయకులు నీరు కట్టు నాయబ్ రసూల్, గద్దే సుధాకర్, గద్దె శేషు, గుర్రం వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పాలపర్తి రమణయ్య, గాడి మహేంద్ర, పుప్పాల రామ్మూర్తి, తదితర బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని డాక్టర్ శ్రీనాథ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ ఇన్స్పెక్టర్.



**మచిలీపట్నం ఆగస్టు 9 వార్తా ప్రభ ప్రతినిధి** సాధారణ బదిలీల్లో భాగంగా గుడివాడ టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి. లోవరాజు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సబ్ ఇన్స్పెక్టర్ గా నూతన ప్రదేశంలో బాధ్యతలను స్వీకరించి, శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, నేర నియంత్రణకు తమదైన పాత్రను పోషించాలని సూచించారు. అవినీతికి తావు లేకుండా అసాంఘిక శక్తులను అణిచివేయడంలో కీలకంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు.

# విజయవాడ గాట్ టాలెంట్ - నృత్య పోటీలు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆదేశాల మేరకు బరం పార్క్ లో విజయవాడ గాట్ టాలెంట్ లో భాగం గా నృత్య పోటీలు ఆగస్టు 10, 2025 ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి కేటగిరీ 2 ప్రారంభమవుతాయని విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగష్టు 3, 2025 తో మొదలై ప్రతి ఆదివారం నృత్య పోటీలు బరం పార్క్ లో జరుగుతున్నాయని అన్నారు. నృత్య పోటీలు నాలుగు కేటగిరీలో జరుగుతున్నాయని, వయసు ఆధారిత క్యాటగిరీలో ఆరు సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నవారు మొదటి కేటగిరీలో, ఏడు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు రెండో కేటగిరి, 11 నుంచి 15 సంవత్సరాల వరకు మూడో క్యాటగిరి 16 సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్నవారిని నాలుగో క్యాటగిరీగా విభజించి, క్లాసికల్, జనరల్, సోలో, గ్రూప్ డాన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆగస్టు 10, 2025 ఆదివారం నాడు రెండవ క్యాటగిరి నృత్య పోటీలు నిర్వహించి, తదుపరి ఆదివారం మూడవ కేటగిరీ అలా ఐదవ ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# మెరుగైన వైద్యం కోసం ఎల్.ఓ.సి అందజేత

## కూటమి నేతలతో కలిసి అందజేసిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ .ఓ. సీ ను శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు. 39 వ డివిజన్, విద్యాధరపురం, రావి చెట్టు సెంటర్ కు చెందిన తాడేపు షైనిక ప్రియ(11) తాడేపు రాకేష్ (13 ) కు కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ కొరకు ఇరువురికి రూ 10 లక్షల విలువైనఎల్. ఓ. సీ లను అందజేశారు. పుట్టుకతో వినికిడి సమస్యతో బాధపడుతున్న తన ఇద్దరు పిల్లలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ కొరకు తండ్రి శ్రీనివాస రావు ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ .ఓ. సీ కొరకు దరఖాస్తు చేశారు. షైనిక ప్రియ కు రూ 4 లక్షల ఎల్. ఓ. సీ రాకేష్ కు రూ 6 లక్షల విలువైన ఎల్ ఓ. సీ లను మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ. సీ లను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రెడ్డిపల్లి రాజు, బబ్బూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# ఆదివాసీలకు దేశంలో ప్రత్యేక గుర్తింపు




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9 (వార్తా ప్రభ ప్రతినిధి):** భారత దేశంలో ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఇబ్రహీంపట్నం ఏఎస్సై ఎం.రామారావు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్సీ) కో - ఆర్డినేటర్ అనిత ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కన గిరిజన కాలనీలో గిరిజనుల హక్కులు - అవకాశాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిగా మానవుడు ఒక ఆదివాసీగా జీవించాడని, కాలక్రమేణ దేశంలో సంస్కృతి, ఆహారపు అలవాట్లు, విద్య, ఆరోగ్య రంగాల్లో మార్పులు వచ్చి అభివృద్ధి చెందినట్లు చెప్పారు. స్థానికంగా బుట్టల అల్లికలతో జీవనోపాధి పొందుతున్న కుటుంబాలు మారుతున్న సమాజాన్ని బట్టి పిల్లలను పాఠశాలలకు పంపి ఉన్నత చదువులు చదివించాలని కోరారు. అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆదివాసీలు రిజర్వేషన్లను వినియోగించుకోవాలని సూచించారు.

# ఆదివాసులను సమాజ అభివృద్ధిలో అంతర్ బాగం చేయాలి...

**జవహర్ నగర్, ఆగస్టు 09:(వార్తా ప్రభ)**ఆగస్టు-9, అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా స్పష్టం చేసిన జవహర్ నగర్ లోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలునక్సలైట్ల పేరుతో ఆదివాసులను హతమార్చడం అంతర్జాతీయ ఆదివాసి చట్టాలకు విఘాతం.పర్యావరణ సంరక్షణ, ఆదివాసుల మనుగడ కొరకు ఆపరేషన్ కగార్ ను ఎత్తివేసి, మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరిపాలని డిమాండ్ బహుజన సత్త సింగరయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం.ఆదివాసుల స్వయం పరిపాలనను గుర్తించి, సమాజా అభివృద్ధిలో వారిని అంతర్ బాగం చేయగలిగినప్పుడే ఆదివాసి గిరిజన సంస్కృతిని, సాంప్రదాయాలను మరియు హక్కులను పరిరక్షించుకోగలరని కాప్రా, జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు స్పష్టం చేశారు. ఆగస్టు-9, ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా 2025, ఆగస్టు-9, శనివారం రోజు మేడ్చల్, జవహర్ నగర్, బాలాజీనగర్ లోని బాబు జగ్జీవన్ రావు, అంబేద్కర్ విగ్రహాల దగ్గర ఆదివాసుల సమస్యలపై కార్యక్రమాన్ని చేపట్టారు. బహుజనసత్త రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బండకింది సింగరయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు హాజరై, ప్రపంచ ఆదివాసుల దినోత్సవం వర్ధల్లాలని, ఆదివాసుల స్వయం నిర్ణయ అధికార హక్కులు, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రపంచ దేశాల పాలకులు పాటుపడాలని, బీహార్, ఒరిస్సా, చత్తీస్ ఘడ్ లాంటి మద్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదిసులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జరుపుతున్న హత్యకాండను మరియు అరుణాచల్, మణిపూర్ తదితర ఈశాన్య రాష్ట్రాల్లో మతతత్వ మనువాదులు జరుపుతున్న సామూహిక దాడులు, హత్యలు, అత్యాచారాలను వెంటనే ఆపాలని, అప్పటి బ్రిటిష్ పాలన మొదలుకొని, 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పోరాడి సాదించుకున్న అటవీ హక్కుల చట్టాల పరిరక్షణకు పాటుపడాలని, ఆదివాసులను అడవి నుండి గెంటివేత, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపి, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని, అటవి సంపదలైన సహజవనరులను బడా కార్పొరేట్ సంస్థల దోపిడికి కట్టబెట్టే చర్యలు మానుకోవాలని, అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విద్వాంసాన్ని, పశుపక్షాదులను, మానవ హనాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులను చేతబూని నినదించారు. నేడు కేంద్రంలో బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ, కార్పొరేట్, కాషాయికరణ విధానాలతో ఆదివాసుల మనుగడ, వారి సంస్కృతి, సాంప్రదాయం ప్రశ్నార్థకంగా మారాయని గుర్తుచేశారు. ప్రపంచ జనాబాలో





ఐదున్నర శాతంగా ఉన్న ఆదివాసుల ఉనికికి, హక్కులకు జరుగుతున్న నష్టాన్ని 1982 లో ఐక్యరాజ్యసమితి గుర్తించి, 1992, డిసెంబర్-22 న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు-9 జరపాలని పిలుపునిచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాలన్ని ఆదివాసుల మనుగడ సంరక్షణకు మరియు మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా మెరుగైన చట్టాలు చేయాలని ఐక్యరాజ్యసమితి సూచించిందని వెల్లడించారు. భారతదేశంలో వివిధ తెగలకు చెందిన 11 కోట్ల మంది ఆదివాసులు ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు చేపట్టే చట్టాలు, అభివృద్ధి మెజారిటీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నవే కానీ, తరతరాలుగా అడవినే తమ జీవనాదారంగా చేసుకొని, ఆదివాసులను నిర్లక్ష్యానికి గురిచేయడాన్ని తగదని ఆవేదన చెందారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల అప్రజాస్వామిక, అమానుష, దుర్మార్గమైన ప్రజా వ్యతిరేక, ఆదివాసిల జీవన ప్రమాణాలు దెబ్బతీసే చర్యలు వెంటనే మానుకోవాలని కోరారు. రాబోయే తరానికి మంచి సమాజం అందివ్వడానికి అడవులను, అడవిలో ఉండే ఆదివాసుల జీవన పరిరక్షణకు తోడ్పడే రాజ్యాంగ పరమైన చట్టబద్ధ విధానాలే ఆదివాసులకు కవచకుండలాలని అన్నారు. నక్సలైట్ల పేరుతో గిరిజన ప్రజానీకాన్ని హతమార్చడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విఘాతం అని ఎత్తిచూపారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చల ప్రక్రియకు దిగివచ్చేలా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి, ఆదివాసుల మనుగడకు నాయకత్వం వహించాల్సిన అవసరం నేడు ఎంతైన ఉందని సూచించారు. ఈపై కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కోటేష్ గౌడ్, సిపిఐ శంకర్, దర్శనం యాదగిరి, రైతు సంఘం నిమ్మల నర్సింహ్మ, సిపిఎం శివన్నారాయణ, నగేష్, బీఎస్పీ బిర్రు యాకస్వామి, ఇఫ్టూ షేక్ షావలి, పిడిఎం చంద్రమౌళి, క్రాంతి కళాబృందం వెంకటాచారి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, ముస్లిం కమిటీ మహ్మద్ పాషామియా, భారత రాష్ట్ర సమితి జావేద్, ఏఐటియుసి ఎల్లయ్య, దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్యా మహ్మద్ రషీద్ ద్రావిడ, బీసి నేత వడ్డెర నర్సన్న, డి.హెచ్.పి.ఎస్. జీ.లక్ష్మీనారాయణ, పి. నర్సింహ్మ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# వరుస చోరీ కేసులలో నిందితుల అరెస్టు

- జల్సాల అలవాటు పడి దొంగల అవతారం ఎత్తిన యువకులు
- 12 లక్షల విలువైన బంగారు ఆభరణాలు,1.3 కిలోల వెండి ఆభరణాలు, రూ.50 నగదు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఐ చంద్రశేఖర్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9 (వార్తా ప్రభ ప్రతినిధి):** జల్సాలకు అలవాటు పడి ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను ఇబ్రహీంపట్నం క్రైం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.12 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, 1.3 కిలోల వెండి ఆభరణాలు, రూ.50 వేలు నగదు, ఒక గ్లామర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసుల వివరాలను సీఐ ఎ.చంద్రశేఖర్ వెల్లడించారు. కొండపల్లి శాంతినగర్ లో నివసిస్తున్న కోడె సింధు కుటుంబ సభ్యులతో కలిసి గత నెలలో షిరిడీ వెళ్లి తిరిగి 30న ఇంటికి వచ్చారు. ఇంటిలో బంగారం, వెండి, నగదు చోరీ అయినట్లు గుర్తించి ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్టు చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు పోలీసులు బృందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అనుమానితులు, పాత నేరస్థుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. దర్యాప్తు బృందాలకు వచ్చిన సమాచారం మేరకు కొండపల్లి శాంతినగర్ వద్ద ముగ్గురు నిందితులు గౌరా సందీప్ తేజ (30), దురిశెట్టి మణికంఠ సాయి (21), షేక్ సుల్తాన్ (25) లను అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితులు ఆన్ లైన్ బెట్టింగ్ తో పాటు మద్యం, చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. వ్యసనాలకు డబ్బు అవసరమై చోరీలు చేయడం ప్రారంభించారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడ్డారు. ఈ విధంగా నిందితులు శాంతి నగర్ లో నాలుగు చోరీలు చేసినట్లు విచారణలో తేలింది. నిందితులను అరెస్టు చేసి రూ.12 లక్షల విలువైన 130 గ్రాముల బంగారు ఆభరణాలు, 1.3 కిలోల వెండి ఆభరణాలు, రూ.50 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం ఏ కాలనీలో నివసిస్తున్న ధారావతు నాగరాజు ఎన్టీటీపీఎస్ లో ఏఈగా పనిచేస్తున్నారు. ఆయన అరుణాచలం వెళ్లి ఇంటికి వచ్చే సరికి బాత్రూమ్ కిటికీ పగులగొట్టి ఉంది. ఇంట్లోని బంగారం, వెండి, బైక్ దొంగిలించినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కొండపల్లికి చెందిన పాత నేరస్థుడు తెల్లబోయిన ప్రతాప్ రెడ్డి (25)ను అరెస్టు చేసి 300 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక గ్లామర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులను త్వరితగతిన ఛేదించిన క్రైం ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది బృందాన్ని సీఐ చంద్రశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. మీడియా సమావేశంలో క్రైం ఎస్సై సేనాపతి శ్రీనివాస్, ఎస్సై జి.విజయలక్ష్మి, క్రైం హెడ్ కానిస్టేబుళ్లు ఆంజనేయులు, కనక కుమార్, బాబ్జి, క్రైం సిబ్బంది గోపి, పూర్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు కాలేజీలో రాఖీ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి )**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో వరలక్ష్మి పూజ, రాఖీ పర్వదిన వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, హాస్టల్ స్టూడెంట్స్ మహాలక్ష్మి అవతారమైన శ్రీ వరలక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రత్యేక వస్త్రధారణతో సందడి చేశారు. అలాగే కళాశాలలో రాఖీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రాఖీలు కట్టి హడావుడి చేశారు. పూజల్లో పాల్గొన్న కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గురించి తెలియజెప్పటంతో పాటుగా ఆచరణలో చూపేందుకు ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే సంప్రదాయ నృత్యాలు, గీతాలు, ఏకాంకికలతో విద్యార్థులు సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు పొట్టి సురేంద్రకుమార్, కోశాధికారి కాజా రాఘవయ్య, సహాయ కార్యదర్శి గ్రంధి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# షేక్ సత్తార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు.



**జగ్గయ్యపేట ఆగష్టు 9 (వార్తప్రభ )**జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సత్తార్ జన్మదినం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు ఆయన జన్మదిన వేడుకలను జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి, శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, ఆంధ్ర రాష్ట్ర బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, మాజీ కౌన్సిలర్ శేషం ప్రసాద్, జనసేన నాయకులు ఆవాలభవానీ ప్రసాద్, పొలంపల్లి బలకోటి, పాటి సాంబశివరావు, తటకనూరిశ్రీనివాస బ్రహ్మం, అల్లి అజ్గార్, పొన్నగంటి శ్రీనివాసరావు, షేక్ ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.


# షేక్ సత్తార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు.




**జగ్గయ్యపేట ఆగష్టు 9 (వార్తప్రభ )**జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ సత్తార్ జన్మదినం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు ఆయన జన్మదిన వేడుకలను జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి, శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, ఆంధ్ర రాష్ట్ర బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, మాజీ కౌన్సిలర్ శేషం ప్రసాద్, జనసేన నాయకులు ఆవాలభవానీ ప్రసాద్, పొలంపల్లి బలకోటి, పాటి సాంబశివరావు, తటకనూరిశ్రీనివాస బ్రహ్మం, అల్లి అజ్గార్, పొన్నగంటి శ్రీనివాసరావు, షేక్ ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం



**జగ్గయ్యపేట ఆగష్టు 9 (వార్తప్రభ)** పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల శ్రీ స్వయంవ్యక్త వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణ పూర్ణిమ సందర్భంగా స్వామివారి శాంతి కళ్యాణ ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త చౌడవరపు జగదీష్, రుక్మిణీ దంపతులు ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమం జరిగింది.

# 172 వ బూత్ లో సుపరి పాలన కరపత్రాలు పంపిణీ.



పెనుగంచిప్రోలు, ఆగస్టు 9( వార్త ప్రభ ) పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు భాగంగా ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. రాయల రవీంద్ర ఇంటికి వెళ్లి కరపత్రాన్ని అందిస్తుంటే వారికి ముగ్గురు ఆడపిల్లలు తల్లికి వందనం పథక%శీ% మరియు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలుఅందిన్నవి, అని ఆనందాన్ని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో 172వ బూత్ నందు కన్వీనర్ పెనుగొండ రామరావు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ కర్ల శ్రీహరి గుగ్గులోతు, రమేష్, సుధా రాణి తదితరులు పాల్గొన్నారు...



## శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట ఆగష్టు 9 (వార్తప్రభ )** పట్టణంలోని అద్దాల బజార్ లో వేంచేసియున్న శ్రీ కోట మైసమ్మ సహిత మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయం లో అమ్మవారిని జిల్లా జనసేన అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను దర్శించుకున్నారు. ధనలక్ష్మీ రూపంలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలను స్వీకరించారు. దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ అత్తులూరి వెంకటేశ్వర్లు, సెక్రటరీ కే నాగేశ్వరరావు, దేవాలయం నిర్వహణ కమిటీ చైర్మన్ సూరే రాము తదితరులు ఉదయభాను కు సాదర స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం, పూజలు ఏర్పాటు చేశారు.

## యార్లగడ్డకు రాఖీలు కట్టిన తెలుగు మహిళలు



**గన్నవరం : ఆగష్టు 9 (వార్తప్రభ )** అన్నచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తెలుగు మహిళలు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు రాఖీలు కట్టారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన తెలుగు మహిళలు రాఖి పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేసారు. తమకు అండగా ఉండాలని కాంక్షిస్తూ యార్లగడ్డ కు రాఖిలు కట్టి మిఠాయిలు తినిపించి పండుగ జరుపుకున్నారు. నియోజకవర్గంలోని మహిళలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉండి ఆదుకుంటానని ఈసందర్భంగా యార్లగడ్డ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా గన్నవరం నియోజకవర్గ అధ్యక్షురాలు, మరియు ముస్తాబాద పిఎసిఎస్ చైర్ పర్సన్ మేడేపల్లి రమ, ముల్పూరి సాయి కళ్యాణి, విజయవాడ రూరల్ మండల అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి, ఉంగుటూరు మండల సెక్రెటరీ గుడ్డేటి సుమతి, గన్నవరం మండలం ఎమ్మెస్ ప్రెసిడెంట్ కోనేరు రామమణి, బోడపాటి శ్రీదేవి, నువ్వుల ప్రమీల,అన్నే ధనలక్ష్మి, బోడపాటి కవిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి కరుమారి అమ్మన్ సన్నిధిలో అంగరంగ వైభవంగా దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో గత మూడు రోజుల నుండి వేడుకలా జరుగుతున్న దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ వేడుకలు శనివారం తో ముగిశాయి. ఈ వేడుకల్లో పాల్గొనడానికి వేలాదిమంది భక్తులు



పోటెత్తారు.ఆగమ శాస్త్రం ప్రకారం జరిగిన ఈ కార్యక్రమం తొలుత హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. శనివారం మధ్యాహ్నం నిర్ణయించిన ముహూర్తం ప్రకారం విగ్రహాల ప్రతిష్ఠ జరిగింది. ఈ వేడుకల్లో ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు లోకనాధ శర్మ,మాజీ మంత్రి సిద్దా రాఘవరావు సతీమణి శ్రీమతి సిద్దా పద్మ ,కొండూరు సుందరీ తదితరులు పాల్గొన్నారు. తొలుత శనివారం ఉదయం దేవతా మూర్తుల ప్రక్షాళన, మండప పూజలు, గర్తన్యాసం,దాతున్యాసం, విశేష హోమాలు నిర్వహించారు. ఆ తరువాత యంత్ర,విగ్రహ ప్రతిష్ఠ,కలశహనం, ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి పూజా, కలశ ఉద్వాసన, కుంభాభిషేకం, తదితరు క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

**ఇకనుండి కరుమారి దాసు నామం మార్పు**

**శ్రీశ్రీశ్రీ కారుణానంద నాథ్ గా దీక్షఅంకిత నామం**

ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు శ్రీశ్రీశ్రీ లోకనాధ శర్మ శ్రీదేవి కరుమారి దాసు కి దీక్షా అంకిత నామం కటాక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకత పూజలు నిర్వహించి కరుమారి దాసు ని కారుణానంధ నాధ గా నామకరణం చేశారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు

**అమలాపురం ఆగష్టు 9 (వార్తప్రభ)**వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము, ఆలమూరు ఎస్సై జి నరేష్ లతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ తీసుకున్న రక్షణ చర్యలు,పార్కింగ్,మాడ వీధులు,క్యూలైన్లను పరిశీలించారు. అనంతరం దేవస్థానం అధికారులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.



## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆడపడుచులకు కానుకలు అందజేసిన జనసేన బాడిశ మురళీకృష్ణ



**వత్సవాయి ఆగష్టు 9 (వార్తప్రభ)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వత్సవాయి మండలం కంభంపాడు గ్రామం లో జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ చేతుల మీదుగా రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామం లోని వితంతు ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి కానుకగా చీరలు బహుకరించి అక్క చెల్లెమ్మలు అందరకి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసి సోదర ఆత్మీయతను అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాఖీ పౌర్ణమి ని పురస్కరించుకొని పిఠాపురం నియోజకవర్గం లో వితంతు ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి కానుకగా చీరలు బోహుకరించడం జరుగుతుంది అని ఆ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆడపడుచులను గౌరవించుకోవడం జరుగుతుందని ప్రత్యేకంగా పవన్ కళ్యాణ్ శాఖల ద్వారా అయన చేపడుతున్నటువంటి అభివృద్ధి పనుల ద్వారా రాష్ట్రానికి మరియు కూటమి ప్రభుత్వాని కి గౌరవం పెరుగుతుందని కూటమి పరిపాలన పట్ల ప్రజల్లో చాలా సంతృప్తి ఉన్నదని రాష్ట్రం లో సంక్షేమం మరియు అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని కూటమి పరిపాలన కొనసాగుతుందని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు రామిశెట్టి తిరుమలాదేవి, గ్రామ అధ్యక్షులు గోపాలరావు, రామకృష్ణ, గోపి, అప్పారావు నాగేశ్వరావు, అనీల్ తదితరులు పాల్గొన్నారు

## హీరో మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం




**కాకినాడ ఆగష్టు 9 (వార్తాప్రభ)**టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టిన రోజు పురస్కరించుకొని, హైదరాబాద్ గ్రేస్ పౌండేషన్, కాకినాడ రోటరీ క్లబ్, కాకినాడ (పవర జంక్షన్) ట్రినిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ద్రాక్షారామంలో ద్రాక్షారామం మార్కెట్ యార్డులో విస్తృత స్థాయిలో మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో రొమ్ము,గర్భాశయ, గొంతు క్యాన్సర్‌తో పాటు పలు రకాల క్యాన్సర్లకు ఉచితంగా పరీక్షలు చేపట్టారు.ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి, సమయానికి చికిత్స ప్రారంభించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు.క్యాంపులో ప్రత్యేకంగా, హీరో మహేష్ బాబు స్వయంగా పంపించిన, క్యాన్సర్ బాధితులకు అవసరమైన వ్యాక్సిన్లు ఔషధాలను పంపిణీ చేశారు ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చని హీరో మహేష్ బాబు సందేశంలో పేర్కొన్నారు.ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, రోటరీ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షుడు తడాల బుజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందిస్తాయని,పల్లె ప్రాంతాల ప్రజలకు ఉచిత పరీక్షలు ఎంతో మేలు చేస్తాయని,మహేష్ బాబు వంటి ప్రముఖులు ముందుకు రావడం మరింత మందిలో అవగాహన పెంచుతుందని అభిప్రాయపడ్డారు.ఈ క్యాంపు సమన్వయ కర్త రిక్కీ గూటం మాట్లాడుతూ, ద్రాక్షారామం పరిసర ప్రాంతాల నుండి వందలాది మంది మహిళలు,పురుషులు శిబిరాన్ని వినియోగించుకున్నారని తెలిపారు.అవసరమైన వారికి తక్షణ వైద్య సలహాలు,రిఫరల్ లేఖలు కూడా అందించారని చెప్పారు.ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగిస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు.

## వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాకరపర్తి సోమేశ్వరరావుకు ఆత్మీయ సన్మానం



**జగ్గయ్యపేట ఆగష్టు 9 (వార్తప్రభ)**రాష్ట్ర వాసవి సేవా సమితి కార్య వర్గ సభ్యుడు, వాసవి కపుల్స్ క్లబ్ వ్యవస్థాపకుడు కాకరపర్తి సోమేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘాల నాయకులు ఘనంగా ఆత్మీయ సత్కారాన్ని లిటిల్ ఏంజిల్స్ హై హైస్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వాసవి సేవా సమితి గౌరవాధ్యక్షుడు పేరూరి నరసింహారావు, జిల్లా అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసా నాగ మణి, జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు మోటమర్రి లక్ష్మి, జిల్లా ఆర్యవైశ్య సంఘం పూర్వ అధ్యక్షుడు, మాజీ ఏఎంసి చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర రావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్తక వాణిజ్య విభాగం చైర్మన్ కొత్తా పురుషోత్తం, మున్సిపల్ కౌన్సిలర్ నూకల సాంబశివరావు, గెల్లా సంధ్యారాణి వైకుంఠేశ్వరరావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొని సేవాభావంతో జగ్గయ్యపేటలోని ఆర్యవైశ్య సంఘాలను, వాసవి సేవా సమితి, వాసవి క్లబ్ లను కలుపుకొని సేవా కార్యక్రమాల నిర్వహించడంలో సోమేశ్వరరావు సఫలీకృతుడయ్యారని, పేదలకు సేవ చేయటానికి ఆర్థిక బలం, అంగ బలం అవసరం లేదని సేవా చేయా లన్న తపన ఉంటే చాలునని నిరూ పించాడని వారు ప్రశంసించారు. దుశ్శాలువాలు, పుష్పగుచ్చాలతో సోమేశ్వరరావుని సత్కరించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బండారు రవి కుమార్, కంభంపాటి మోహన్ మద్దుల ఉమా, సుగ్గల పురుషోత్తం కంభంపాటి రవి, పెనుగొండ రామకృష్ణ, పువ్వాడ పార్థసారథి, రాయపూడి శ్రీనివాస్ రావు,రాయపూడి శ్రీకాంత్, జీ ధనుంజయ్ , కొత్త సురేష్ ,జిల్లా ఏపీ ఎంపీ ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాష్ నియోజకవర్గ అధ్య క్షుడు కాకరపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి...

**దళితులపై దాడులు వేధింపులు ఆపాలి...**

**జగన్మోహన్ రెడ్డికి దళితులపై చిత్తశుద్ధి ఉంటే రౌడీలను ఆ పార్టీ నుంచి బహిష్కరించాలి...**

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్....**



అమరావతి ఆగస్టు 9 జగన్మోహన్ రెడ్డి మానవత్వం మరిచి మొన్న తన కాన్వాయ్ ఢీకొని వృద్ధ దళితుడు సింగయ్యను ప్రాణాలు కోల్పోయేలా చేసి ఆ విషాదం ఘటనను దాచిపెట్టేందుకు చేసిన కుప్పి గంతులు వైసిపి పార్టీ ఆడిన ఆ బొంకు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజలందరూ కళ్ళారా చూశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ సమయంలో కూడా మా కార్యకర్తని మేమే చంపుకున్నా ఏమైంది ? అని నిస్సగ్గుగా మాట్లాడటం దళితుల ప్రాణాలకు గౌరవానికి వైసీపీ పార్టీ ఎంత విలువ ఇస్తుందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చని ఆయన విమర్శించారు. అదే ధోరణి నిన్న తిరుపతిలో మళ్లీ బయటపడిందని భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు అనిల్ రెడ్డి దినేష్ రెడ్డి మరొక వ్యక్తి ముగ్గురు కలిసి ఒక దళిత యువకుడ్ని రూములో బంధించి క్రూరంగా దాడి చేసి కొట్టి హింసించారని ఆయన ఆరోపించారు. స్పృహ కోల్పోయే అమానుషంగా దాడి చేయడమే గాక అతని కొడుతున్నప్పుడు వీడియోలు చిత్రీకరించి బాధిత తండ్రికి పంపి పైశాచిక ఆనందం పొందారని ఆయన ఆరోపించారు. అయినా సిగ్గు లేకుండా మేము క్షమాపణ చెప్పాము మీకేమి సమస్య అని మాట్లాడటం వైసిపి నాయకత్వంలోని నిర్లజ్జపై అహంకారాన్ని బయటపెడుతుందని ఆయన విమర్శించారు. ఇలాంటి దాడులు ఒక వ్యక్తిపై జరిగిన హింస మాత్రమే కావని అవి మొత్తం దళిత సమాజాన్ని అవమానపరిచే భయపెట్టే ప్రయత్నాలేనని ఆయన ఆరోపించారు. తప్పు చేస్తే కొట్టడానికి తప్ప తాగి కొట్టడానికి తేడా ప్రజలకు తెలుసని ఇలాంటి చెత్త రాజకీయాలు వైసిపి మానుకోవాలని ఆయన అన్నారు. పల్నాడు దళిత వృద్ధుడు సింగయ్య తలను నిమ్మకాయలా నలిపినట్టు తన కారు టైర్ కింద నలిపి జగన్ పొట్టన పెట్టుకున్నాడని ఆయన విమర్శించారు. అతని భార్యను బెదిరించి పోలీసులకు తప్పుడు స్టేట్మెంట్ ఎలా ఇచ్చారో ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీ ని జగన్ రెడ్డి తిరుపతిలో కూడా అనుసరిస్తున్నాడని ఆయన ఆరోపించారు.



## వైభవోపేతంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ జన్మదిన వేడుక

**శేరిలింగంపల్లి,ఆగష్టు 9 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లిలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన సందర్భంగా నేతలు హంగామా చేశారు.డిజె సౌండ్స్, బ్యాండ్ మేళాల నడుమ రోడ్లపై డ్యాన్సులు చేశారు.తమ అభిమాన నాయకుడి బర్త్డే సందర్భంగా ప్రధాన కూడళ్లలో భారీ ఫ్లెక్సీలు,బ్యానర్లు ఏర్పాటు చేశారు.వేదికపై చేరుకున్న రాగం నాగేందర్ యాదవ్ ని పలువురు సన్మానించారు.స్థానిక శాసనసభ్యులు అరేకపూడి గాంధీ,పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మరియు తదితర డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక నాయకులు,పురప్రముఖులు,శేరిలింగంపల్లి నియజకవర్గం,రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మధ్యాహ్న విందులో రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ప్రతిఒక్కరూ భోజనం స్వీకరించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాలు,అభిమానులు మాట్లాడుతూ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ప్రతి ఒక్కరూ మనసారా కోరుకున్నారు.

## గోవింద నామ స్మరణతో మారుమోగిన తిరుమలగిరి స్వామి వారి గిరి ప్రదక్షణ



**జగ్గయ్యపేట ఆగష్టు 9 (వార్తప్రభ )** మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు ప్రతి పౌర్ణమికి జరిగే గిరి ప్రదక్షిణ కార్యక్రమము నేడు గోవింద నామ స్మరణతో మారుమోగినది.శనివారం ఉదయం 8:45 నిమిషాలకు గోవింద నామ స్మరణతో కోలాటం బృంద సభ్యులు, భక్తులు తో కలిసిముఖ్య అతిధిగా విచ్చేసిన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ గిరి ప్రదక్షిణలో కార్యక్రమం పాల్గొన్నారు. భక్తులు, గ్రామస్తులు, యాత్రికులు వందలాది మంది స్వామివారి భక్తులుతో కలిసి గోవిందా నామస్మరణలతో పాల్గొన్నారు.గిరి ప్రదక్షణ అనంతరం గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ సహాయ కమిషనర్ నూతక్కి వెంకట సాంబశివరావు , వేదాద్రి దేవాలయం ఈఓ సురేష్ , చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ , జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణ చార్యులు , మాజీ చైర్మన్ దర్శి నరసింహారావు , బోర్డు మెంబెర్స్ చింతల నరసింహారావు , నెల్లూరి రమా , గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది మరియు ఆలయ అధికారులు భక్తులు పాలుగొన్నారు.

## అతుకుల బ్యానర్ తో అవగాహన ర్యాలీ

**కొత్త బ్యానర్లు వేసేందుకు కూడా నిధులు లేవా**

**అధికారుల నిర్లక్ష్యం... అయోమయంలో ప్రజలు**



**చంద్రగిరి :ఆగష్టు 9 (వార్తప్రభ )** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో చేపడుతున్న పనులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అయితే సంబంధిత అధికారులు మాత్రం వీటిపై శ్రద్ధ వహించడం ఈ అవగాహన కార్యక్రమాలు ర్యాలీలపై శ్రద్ధ చూపకపోవడం లేదన్నడానికి ఈ బ్యానర్లే నిదర్శనంగా నిలిచాయి. మండలానికి ఒక బ్యానర్ కూడా వేయలేని స్థితిలో సంబంధిత అధికారులు పనిచేస్తున్నారా లేక ఎవరేం చేసిన అడగరనే ధైర్యంతో ఉన్నారా అని ప్రజలు మండిపడుతున్నారు. బ్యానర్ లోనే ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇక ఎన్ ఆర్ జి ఎస్ పనులలో ఎంత మాత్రం పనిచేస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు.ఇదే కార్యక్రమానికి ఉన్నత అధికారులు పాల్గొన్న చూసి చూడనట్టు ఉండడం గమనార్హం . ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆపదలో రక్షించే సోదరుడి బంధమే....రక్షా బంధన్

**గుడ్లవల్లేరు:ఆగష్టు 9 (వార్తప్రభ )**తమ అక్కాచెల్లెళ్లకు ఎలాంటి ఆపద వాటిల్లకుండా వెన్నంటి రక్షించే సోదర భావమే ప్రతీకగా.... రక్షా బంధన్ పండగను కులమతాలకతీతంగా గుడ్లవల్లేరు మండలంలో ఇంటింటా శనివారం జరుపుకున్నారు. రాఖీలను సోదరురులకు కట్టి...మిఠాయిలు సోదరీ మణులకు తినిపించారు. ఆ సోదరులు తమ సోదరీ మణులకు ఇచ్చే బహుమతులతో ఈ పండగ ముగుస్తోంది.



# గిరిజనుల జీవితాల్లో కొండంత వెలుగులు..

● ఆదివాసీల సాధికారతకు దార్శనిక ప్రణాళికలు ● ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలతో ప్రభుత్వం కృషి ● ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తపైనా ప్రత్యేక దృష్టి ● పీ4 కార్యక్రమం అమలుకూ చొరవ తీసుకుంటున్నాం ● గిరిజనుల తలసరి ఆదాయంలో వృద్ధికి ప్రణాళికల అమలు ● ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ/తిరువూరు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి గిరిజనుల సమగ్రాభివృద్ధి కూడా కీలక మని.. ఆదివాసీల సాధికారతకు ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలతో ప్రభుత్వం కృషిచేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకొని అన్ని విధాలా ఉన్నతంగా ఎదగాలని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం ఎ.కొండూరులోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు జరిగాయి. తొలుత శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులు, గిరిజన నాయకులతో కలిసి మహనీయులు సేవాలాల్ మహరాజ్, ఏకలవ్యుడు, డా. బీఆర్ అంబేద్కర్, వెన్నెలగంటి రాఘవయ్య, అల్లూరి సీతారామరాజు, చెంచులక్ష్మి తదితరులకు ఘన నివాళులు అర్పించారు. వేడుకల్లో గిరిజన సంప్రదాయ కళా ప్రదర్శనలు అలరించగా.. శాసనసభ్యులు, కలెక్టర్ గిరిజన విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ 50 శాతానికిపైగా గిరిజన జనాభా ఉన్న ప్రాంతాల్లో ఐటీడీఏల ద్వారా విశేష కృషి జరుగుతోందని.. ఎస్టీ సబ్ ప్లాన్ అమలుతో పాటు వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమల్లోనూ ప్రత్యేక అధికార యంత్రాంగం పనిచేస్తోందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిపైనా ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని.. వీటిలో చదువుకొని ఎందరో గొప్పవారయ్యారన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047లో భాగంగా గౌరవ శాసనసభ్యుల నేతృత్వంలో నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, గిరిజనుల తలసరి ఆదాయాన్ని పెంచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పీ4 కార్యక్రమం కింద 86 వేల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వీటిలో దాదాపు 20 శాతం కుటుంబాలు గిరిజన ప్రాంతాల్లోనే ఉన్నట్లు వివరించారు. ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, వారు కూడా మహిళలు కావాలనేది సంకల్పమని, ఇందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎ.కొండూరు ప్రాంతానికి జల్ జీవన్ మిషన్ ద్వారా త్వరలోనే కృష్ణా జలాల సరఫరా జరగనుందని.. కిడ్నీ వ్యాధులకు కారణాలను విశ్లేషించేందుకు ప్రత్యేక బృందాలతో శాస్త్రీయ అధ్యయనం నిర్వహిస్తున్నట్లు వివరించారు. భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాను నాటుసారా రహితం చేసేందుకు నవోదయం 2.0 కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామని, 108 కుటుంబాలకు పాడి పశు వులు, కిరాణా దుకాణాలు వంటి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. గిరిజన నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**గిరిజనులు ఆకాశమే హద్దుగా ఎదగాలి: శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు చదువుకునేందుకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీలు తమ పిల్లలను బాగా చదివించుకొని, వెనుకబాటుతనంనుండి బయటపడి నాగరిక సమాజంతో పోటీపడి ఆకాశమే హద్దుగా ఎదగాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ యువత, విద్యార్థులు చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని, అదేవిధంగా తండాల పెద్దలు తమ పిల్లల చదువులపై దృష్టిపెట్టి మంచి దారిలో నడిపించాలన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలలో తిరువూరు నియోజవర్గం నుండి 37 మంది ఎంపికయ్యారని వారిలో గిరిజన యువకులు ఉన్నారన్నారు. ఈనెల 22న తిరువూరులో మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నామని, 500 మందికి పైగా యువతకు ఉద్యోగాలు కల్పించే జాబ్ మేళాను పదోతరగతి నుండి ఇంటర్, డిగ్రీ వరకు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గౌరవ జిల్లా కలెక్టర్ గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారన్నారు. కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారంగా రూ. 40 కోట్లతో తండాలకు కృష్ణానది జలాల తరలింపు పథకం నెల రోజుల్లో పూర్తికావస్తుందని, ప్రారంభోత్స వానికి సిద్ధం చేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యంగా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రపంచంతో పోటీ పడదామని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. వేడుకల్లో భాగంగా గిరిజన నాయకులను సత్కరించారు. వేడుకల్లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎ.విజయశాంతి, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, మాదిక కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, విద్యావేత్త బి.జ్యోతిలాల్ నాయక్, జెడ్‌పీటీసీ భుక్యా గన్యా, స్థానిక గిరిజన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీల కొరకు ఒక ప్రత్యేక జాబ్ మేళాను ఏర్పాటు చేస్తాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

- సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటే : యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్





**తిరుపతి,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** సమాజంలో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళేది విద్య ఒక్కటేఅని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక గిరిజన సంక్షేమ భవన్ లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రపంచ వ్యాప్తంగా గిరిజనలు అంటే ఒక ప్రత్యేక భావన ఉంటుందని, వారందరికీ కూడా ఒక ప్రత్యేకమైన కట్టుబాట్లు, ఆచారాలు, అలవాట్లు ఉంటాయని, ఇక్కడున్నవారందరికీ ఒక ప్రత్యేకత ఉంటుందని మీరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన మీతో పాటు మీ సంప్రదాయాలను, కట్టుబాట్లను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. మారుతున్న పరిస్థితుల్లో వేగవంతమైన ప్రపంచంలో అవన్నీ ఈ నాటికి కూడా ఉన్నాయంటే విశేషమన్నారు. నృత్యాలలో కూడా లంబాడా, బంజారా, వివిధ రకాల నృత్యాలు ఉన్నాయని వేషధారణ కొన్ని చోట్ల ఇంకా ఇప్పటికీ ఆచరిస్తున్నారని తెలిపారు. గిరిజనులు తినే ఆహారం చాలా పౌష్టికమైనదని ఈ నాటికి చాలామంది డాక్టర్లు దానిని గుర్తించి ఇప్పుడు సుగర్, బీపీ, ఇతర ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చినా గిరిజనులుసహసిద్ధంగా, ప్రకృతిపరంగా పండేటటువంటి చిరుధాన్యాలను సూచిస్తారన్నారు. ఈ రోజు చాలామంది నేతలు సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చారని ముందుగా ఈ భవనం నుండే మొదలు పెట్టడం జరుగుతుందని మరమ్మత్తులు మరియు నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి ఈ నెలాఖరులోపు ఇంకో 20 లక్షల రూపాయలు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. తుడా చైర్మన్ మరియు కార్పొరేషన్ వారితో మాట్లాడి అదనంగా 10 లక్షలు మంజూరు కోరడం జరుగుతుందన్నారు. జిల్లాలో కొన్ని మండలాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చారని ఇంకా కొన్ని మండలాల్లో ఇవ్వాల్సిఉందని, గతంలో కూడా నాకు అనుభవం ఉందని గతం పాడేరులో 76 వేల ఎకరాలు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు 52 వేల మంది గిరిజన కుటుంబాలకు ఇవ్వడం జరిగిందన్నారు. మూడు నాలుగు నెలల్లో దానికి ప్రత్యేకంగా తీసుకొని చేయడం జరుగుతుందన్నారు. జీ 6 కి సంబంధించి కొన్ని సమస్యలు చెప్పియున్నారని, ఇప్పటికే రుయా హాస్పిటల్ ఔట్ లెట్ పెట్టడం జరిగిందని, ఇంకోటి పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి వారి ఆధ్వర్యంలో షైనింగ్ స్టార్స్ అనే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మన జిల్లాలో ప్రతి మండలం నుండి అన్ని వర్గాలకు చెందిన వారిని గుర్తించి ఈ అవార్డ్స్ ని అందజేయడం జరుగుతుందన్నారు. గిరిజన పిల్లలు ఎక్కువగా 10 చదివి ఐటీఐ చేస్తారని, ఇంటర్మీడియట్ దగ్గర ఆపేస్తుంటారని, తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంచుకోబడుతున్నారని, చాలా తక్కువ మంది ప్రభుత్వ సంస్థలకు వెళ్తున్నారని, మన జిల్లాలో ఎన్నో పెద్ద పెద్ద పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఎస్టీల కొరకు ఒక ప్రత్యేక జాబ్ మేళాను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. హథీరాం బాబాజీ మఠం భూములు ఆక్రమణకు గురయ్యాయని వాటి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని తొలగించి ఆక్రమణకు గురి అవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆదివాసులు ఉన్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించి , హౌసింగ్ లో ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి కూడా కొండ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు రోడ్లు వేయిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రోజు ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారని, దాదాపు 450 కోట్ల రూపాయలు రోడ్ల నిర్మాణం కొరకు వెచ్చించడం జరిగిందన్నారు. మన జిల్లాలో 1.42లక్షల మంది యానాదులు, 11 వేల మంది సుగాలీలు, 11 వేల మంది ఎరుకుల కులస్తులు, 6 వేల మంది నక్కల కులస్తులు కలిపి సుమారు 1.70 లక్షల మంది ఉన్నారని తెలిపారు. 16 రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, 7 హాస్టళ్లు, గిరిజన పాఠశాలలు కూడా ఉన్నాయని, వీరందరికీ 1150 నుండి1600 రూపాయలు కాస్మెటిక్ ఛార్జ్ రూపాన అందిస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 82 వేల కుటుంబాలను గుర్తించి, వారిలో 42 వేల కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. ఒకవైపు సంక్షేమం, .ముఖ్యమంత్రి మరో వైపు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, గిరిజన సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కృష్ణ, బంజార సంఘం ప్రెసిడెంట్, తలుపుల మల్లికార్జున, యానాది సంఘం ప్రెసిడెంట్, గిరిజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుమన్, వసంతమ్మ యానాది మహిళా సెక్రటరీ, రిటైర్డ్ డీఎఫ్ఓ భాస్కర్, టిటిడి ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గిరిజన నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమాలు పాటించాలి-ఎస్ఐ సతీష్ కుమార్

-యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో రోడ్డుపై ఐరన్ బారికేడ్లు ఏర్పాటు

**జి.కొండూరు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** వాహనదారులు, పాదచారులు తప్పనిసరిగా రోడ్డు నియమాలు పాటించాలని స్థానిక ఎస్ఐ కె.సతీష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జి.కొండూరు మండల పరిధిలో నేషనల్ హైవే పైన మరియు వెలగలేరు మీదుగా వెళ్లే స్టేట్ హైవే మీద యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో స్టాపర్ బోర్డులు మరియు డ్రమ్స్ ను వేగనిరోధకాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీనిలో భాగంగా నేషనల్ హైవే పై కట్టుబడిపాలెం,విద్యానగరం,ఎన్టీఆర్ కాలనీ, ఆత్కూరు క్రాస్ రోడ్స్, శివ సాయి హెూటల్ చెవుటూరు వై జంక్షన్,వెంకటాపురం విలేజ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కుంటముక్కల క్రాస్ రోడ్స్ మరియు డా.లకిరెడ్డి హనిమి రెడ్డి డిగ్రీ కాలేజ్ వద్ద ఐరన్ బారికేడ్లు ఏర్పాటు చేశామని తెలియజేశారు.అలాగే వెలగలేరు మీదుగా వెళ్లే స్టేట్ హైవే పై కందులపా డు, వెలగలేరు, పెట్రోల్ బంక్, వెలగలేరు బ్రిడ్జి డౌన్ వెలగలేరు సాయిబాబా గుడి తదితర ప్రదేశాల్లో ఐరన్ బారికేడ్లు మరియు డ్రమ్స్ ను ఏర్పాటు చేశామన్నారు.

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి:** ఎస్ఐ కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్డు నియమాలు పాటిస్తూ హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ కు దూరంగా ఉండాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ వారికి సహకరించా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు.అలాగే హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులు పట్టుబడితే రూ.1000లు జరిమానా, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుపడితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు సదరు డ్రైవర్ ని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కింద పట్టుబడితే రూ. 10,000 లు జరిమానా మరియు జైలు శిక్ష విధించబడుతుందని వెల్లడించారు.ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు.



# జ్వాలా ప్రసాద్ ను సన్మానించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ టీం



**నందిగామ,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ టీమ్ ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ ని కాట్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో హనుమంతురావు, భాస్కర్, శ్రీరాంమూర్తి లు శాలువా, బొకేలతో శనివారం ఘనంగా సన్మానించారు. 2024 ఎన్నికల సమయంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు అమ్మినేని జ్వాలా ప్రసాద్ ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టివ్ టీం గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వం విజయానికి కృషి చేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తమ టీం సభ్యులకు నందిగామ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గా పదవి రావడం ఆనందంగా ఉందని తెలిపారు.

# స్ఫూర్తి హెూం ఆశ్రమం లో ప్రత్యేక పూజలు..



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని స్ఫూర్తి హెూం ఆశ్రమం వద్ద శనివారం శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేక హెూదాలను పూజలను వేదపండితులు నిర్వహించారు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు భోజన వసతి కల్పించిన బోధనంద ఆశ్రమ నిర్వాహకులు



**నందిగామ,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** శనివారం స్థానిక దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు సదరన్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రోగ్రాములకు వచ్చినటువంటి 50 మంది దివ్యాంగులకు అంబారుపేట గ్రామంలోని బోధనంద్ర ఆశ్రమం వారు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. ప్రతినెల 9వ తేదీన పంప్స్ మా ప్రోగ్రామ్స్ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బోధానంద ఆశ్రమం వారు ఉచితంగా ఆహారం పంపిణీ చేసే విషయం పాఠకులకు తెలిసినదే. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డి వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డాక్టర్ రమేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ సీతారామమ్మ, డా :మాధవి లత,హాస్పిటల్ సిబ్బంది మరియు బోధనంద ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సర్వే నివేదికల ఆధారంగా మాపై ఒత్తిళ్లు తేవడం తగదు!

● ప్రభుత్వం దయచేసి అర్థం చేసుకోవాలి ● 'దీపం-2' కింద ఇప్పటికే 2 కోట్ల సిలిండర్లు డోర్ డెలివరీ చేశాం ● ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి



**విజయవాడ,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం-2' పథకం కింద ఇప్పటి వరకు 2 కోట్ల గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డోర్ డెలివరీ చేసినట్లు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకాన్ని మరింత విజయవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా వున్న 1200 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లంతా ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రకటించారు. గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ విషయంలో ఎదురవుతున్న సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ తమ అసోసియేషన్ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా చర్చించారని, ఈ సందర్భంగా తమ సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని శ్రీనాథ్రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వినియోగదారుల అభిప్రాయాలను సేకరించడం, ఆ నివేదికల ఆధారంగా అన్ని జిల్లాల్లో అధికారులు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లపై ఒత్తిడి తెస్తుండటంతో మా వర్క్ ఫోర్స్ పై ప్రతికూల ప్రభావం పడుతోంది. జిల్లాల్లో అధికారుల ఒత్తిళ్లు ఇలాగే కొనసాగితే గ్యాస్ సిలిండర్ల డోర్ డెలివరీ విధానం ఇబ్బందుల్లో పడే ప్రమాదం వుంది. అప్పుడు వినియోగదారులే స్వయంగా గోడౌన్ల వద్దకు, లేదా డెలివరీ ఆటోల వద్దకు వచ్చి సిలిండర్లను తీసుకువెళ్లాల్సి రావచ్చు. ప్రభుత్వం దయచేసి ఈ పరిస్థితిని అర్థం చేసుకోవాలి' అని ఆయన కోరారు. తమ సమస్యల పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారని ప్రకటనలో శ్రీనాథ్ రెడ్డి వివరించారు.

# 172 వ బూత్ లో సుపరి పాలన కరపత్రాలు పంపిణీ..



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు భాగంగా ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. రాయల రవీంద్ర ఇంటికి వెళ్లి కరపత్రాన్ని అందిస్తుంటే వారికి ముగ్గురు ఆడపిల్లలు తల్లికి వందనం పథకం మరియు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలుఅందిన్నవి, అని ఆనందాన్ని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో 172వ బూత్ నందు కన్వీనర్ పెనుగొండ రామరావు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ కర్ల శ్రీహరి గుగ్గులోతు, రమేష్, సుధా రాణి తదితరులు పాల్గొన్నారు...

# రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు: పవన్ కల్యాణ్

**విజయవాడ, ఆగష్టు 9 (వార్తాప్రభ) :**రాఖీ పండుగ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు. మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు. తల్లికి వందనం, దీపం-2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు.

# వధూ వరులును ఆశీర్వదించిన ఎమ్మెల్యే

-కొనకళ్ళ కూటమి నాయకులు



**కృత్తివెన్ను,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను టిడిపి మండల ప్రధాన కార్యదర్శి టిడిపి సీనియర్ నాయకుడు పిన్నింటి రత్తయ్య కుమార్తె వివాహం బంటుమిల్లిలోని విజయలక్ష్మి కన్వెన్షన్ లో మహామహుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి కొనకళ్ళ బుల్లయ్య, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు ఈ వివాహానికి పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

-మారెమ్మ ఆలయ కార్యనిర్వాహక అధికారి వి డి డి ప్రసాద్



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తుల నోటిఫికేషన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ విడుదల చేసినట్లు పుట్రెల మారెమ్మ ఆలయ కార్యనిర్వహక అధికారి వి డి డి ప్రసాద్ మీడియా సమావేశంలో తెలియజేశారు . దరఖాస్తు చేసుకునే ఆసక్తిగలవారు హిందువులై ఉండాలని 30 సంవత్సరాల వయసు కలిగి సత్ప్రవర్తన కలిగి ఉండాలని పోలీస్ ఎంక్వయిరీ, మెడికల్ ఫిట్నెస్ తప్పనిసరి అని 26వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188